



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

మంగళవారం 17, జూన్, 2025




## ప్రశాంతంగా లారీ ఓనర్స వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు



- అధ్యక్షునిగా అనిల్ కుమార్ ఎన్నిక
- అభినందించిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- రాజకీయ జోక్యం, వివాదాలు లారీ ఓనర్స వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల నిర్వహణకు అడ్డంకిగా మారడంతో స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని ప్రత్యేక చొరవతో ఎట్టకేలకు సోమవారం ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అధికారిగా నియమించబడిన ప్రభుత్వ సొసైటీ అధికారి పర్యవేక్షణలో పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్లో ఉత్కంఠభరితంగా ది సింగరేణి టిప్పర్స్ అండ్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. అసోసియేషన్ అధ్యక్ష పదవికోసం జరిగిన ఎన్నికల్లో బూర్గుల అనిల్ కుమార్ 8 ఓట్ల మెజారిటీతో తానంగి రవికుమార్ పై గెలుపొందారు.



## చింతకాని మండల సిపిఐ కార్యదర్శిగా దూసరి

వివరాలు 5 లో..



5లో

## పటిష్టవంతంగా మున్నూరు కాపు సంస్థాగత ఎన్నికలు



2లో

## మావోయిస్టుల ప్రభావానికిలోను కాకండి

గొత్తి కోయ గ్రామాన్ని సందర్శించిన పాల్వంచ సీఐ

రాబోయే మూడున్నర సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తాం

నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, లబ్ధిదారుని ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి పొంగులేటి, పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

వివరాలు 2 లో..



# పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం



రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి

ఖమ్మం, సూర్య బ్యూరో జూన్ -16 : పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. గువ్వలగూడెం గ్రామం ఎస్సీ ప్రాంతంలో 30 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి, గ్రామంలోని రావెళ్ల భూలక్ష్మి నరేష్ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మంత్రి జిల్లా కలెక్టర్ తో కలిసి భూమి పూజ నిర్వహించి దంపతులకు కొత్తబట్టలు అందించారు. గ్రామంలో ఇంటి ముందు అడ్డంగా ఉన్న విద్యుత్ పోల్ తరలించాలని మంత్రి విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. అనంతరం కోరట్లగూడెం గ్రామంలో షుగర్ ఫ్యాక్టరీ రోడ్ నుండి పాత కోరట్లగూడెం వరకు 2 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణానికి, మోటాపురం గ్రామంలో మోటాపురం నుండి జీళ్లచెరువు ఆర్ అండ్ బి రోడ్డు వరకు 4 కోట్ల 40 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు.

2వ పేజీలో...





## సింగరేణి సంస్థ డైరెక్టర్ (పా)గా బాధ్యతలు చేపట్టిన గౌతమ్ పొట్రు

కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)- సింగరేణి సంస్థ లో డైరెక్టర్ పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్ (పా) గా నియమితులైన గౌతమ్ పొట్రు సోమవారం సింగరేణి ప్రధాన కార్యాలయము లోని డైరక్టర్(పా) ఛాంబర్ లో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్(పి,పి) కే.వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జనరల్ మేనేజర్లు, అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు, డైరెక్టర్ (పా) ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి తమ అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

2వ పేజీలో...

## ప్రశాంతంగా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు

మొదటి పేజీ తరువాయి

మొత్తం 112 ఓట్లకు గాను 109 ఓట్లు పోలవగా ఒక ఓటు చెల్లలేదు. అధ్యక్షుడిగా ఎన్నికైన అనిల్ కుమారుకు 58 ఓట్లు పోలయ్యాయి, రెండో స్థానంలో నిలిచినా తానంగి రవికుమారుకు 50 ఓట్లు పోలయ్యాయి. అనిల్ కుమార్ అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించి ధృవపత్రం అందజేశారు, రెండేళ్లపాటు అసోసియేషన్ అధ్యక్షుడిగా అనిల్ కుమార్ కొనసాగనున్నారు.

**సమిష్టి నిర్ణయాలతో కార్యకలాపాలు నిర్వహించాలి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

సభ్యుల అందరి ఆమోదం, సమిష్టి నిర్ణయాలతో లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యకలాపాలు నిర్వహించుకోవాలని, ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా అసోసియేషన్ సభ్యుల సమస్యల పరిష్కారంకోసం కలిసికట్టుగా కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. అధ్యక్షునిగా ఎన్నికైన అనిల్ కుమార్, రెండో స్థానంలో నిలిచిన రవికుమార్ తమ మద్దతుదారులతో సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో మర్యాదపూర్వకంగా కలిశారు. అనిల్ కుమారుని, రవికుమారును పూలమాల, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.గెలుపొందిన రవికుమారుకు శుభాకాంక్షలు తెలిపారు. గెలుపోటములు ఎన్నికలవరకే పరిమితం చేసి పరస్పర సహకారంతో అస్సోసియేషనును ముందుకు తీసుకుపోవాలని, ఎలాంటి సమస్యలున్నా స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సహకారంతో పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యపద్ధతిలో ఎన్నికలు జరిగాయని, ఎలాంటి రాజకీయ ప్రమేయంలేకుండా స్వయం ప్రతిపత్తితో అస్సోసియేషన్ను నడిపించాలని, ఆర్థిక లావాదేవీల విషయంలో ఎలాంటి అవినీతికి తవ్వొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు గానగళ్ల వీరస్వామి, రుద్రంపూర్ సిపిఐ శాఖా కార్యదర్శి తోట రాజు తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టుల ప్రభావానికిలోను కాకండి....

**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్ )-** మావోయిస్టుల ప్రభావానికి లోను కావద్దని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారికి సహకరించవద్దని పాల్వంచ సీఐ సతీష్ కుమార్ సూచించారు. సోమవారం పాల్వంచ మండలంలోని రాళ్లచెలక గొత్తి కోయ గ్రామాన్ని ఆయన స్థానిక ఎస్సై సురేష్ తో కలిసి సందర్శించారు. ఇన్ ఫార్మర్ అనే నేపంతో అమాయకులైన గిరిజనులను హతమారుస్తున్న మావోయిస్టులకు సహకరించవద్దని సూచించారు. మావోయిస్టుల సమాచారం తెలిసినా, వారి కదలికలపై అనుమానం వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు. గ్రామస్తులు ఎవరికైనా ఏవైనా సమస్యలు ఉంటే పోలీసుల సహకారం తీసుకుని వాటిని పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలల్లో ప్రవేశానికి ఎంపికలు ఎంఈఓ

**పాల్వంచ, సూర్య మేజర్ న్యూస్ :** తెలంగాణ క్రీడా పాఠశాలల్లో ( హకీంపేట్,కరీంనగర్ మరియు ఆదిలాబాద్) 2025-26 విద్యా సంవత్సరానికి 4వ తరగతికలో ప్రవేశాల కొరకు ఈ నెల 19వ తేదీన సోములగూడెంలోని టీజీ ఎస్ డబ్ల్యు ఆర్ ఎస్ బాలురు పాఠశాలలో క్రీడాంశాలలో పోటీలు నిర్వహించబడతాయని మండల విద్యాశాఖాధికారి శ్రీ రామ్ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు 4వ తరగతి చదువుతూ 2016 సెప్టెంబర్ 1 నుండి 2018 ఆగష్టు 31 మధ్య జన్మించి ఉండలని తెలిపారు.ఎంపికైన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు.

## ఈ నెల 20 వ తేదీన ఆలయంలో టెండర్ – కం–బహిరంగ వేలములు

**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో ఈ నెల 20 న ఉ దయం 11.00 గం౹౹ల నుండి దేవస్థానమునకు చెందిన రెండు ఏసి ఫంక్షన్స్ హాల్స్ లీజుహక్కు వెబ్ సైట్ లో ఈ నెల 20 వ తేదీ వరకు రూ. 2000/- చెల్లించి టెండరు దాఖలు చేసుకోవలయును. కొత్త కాంప్లెక్స్లోని షాపులను, పాత కాంప్లెక్స్లోని షాపు నెం- 04, తలనీలాలు ప్రోగుచేసుకొను, చీరలు ప్రోగుచేసుకొనే లైసెన్సుహక్కు, పూలు, పూలదండలు అమ్ముకొనుటకు, ఫోటోలు తీసుకొను హక్కు లీజులు, లైసెన్సుహక్కులు పొందుటకు దేవస్థానం తరపున ప్రోగుచేసిన చీరల అమ్మకము, పాత షాపు నెం-1 లోని బల్లలు, బొమ్మలు, ఇతర వస్తువుల అమ్మకమునకు, శ్రీ శివాలయంలోని కొబ్బరిచిప్పలు ప్రోగుచేసుకొను లైసెన్సు హక్కు తేదీ : 21.06.2025 నుండి 19.10.2025 వరకు కాలపరిమితికి గాను సీల్డ్ టెండర్-కం-బహిరంగ వేలం నిర్వహించబడును. ఈ నెల 20 న ఉదయం 10-00 గం౹౹ వరకు రూ.200/- లు చెల్లించి షెడ్యూల్ పొందవలయును. ఉదయం 10.30 గంటలకు షెడ్యూల్ నందు చూపబడిన విధంగా ధరవత్తు డి.డి జతపరచి టెండర్ వేసి బహిరంగ వేలము పాటలో పాల్గొనగలరు. ఇతర వివరములకు దేవస్థాన కార్యాలయములో కానీ సంప్రదించాలని దేవస్థాన కార్యనిర్వహణాధికారి, పాలకమండలి వారు ఒక ప్రకటనలో తెలియచేశారు.

## పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం





మొదటి పేజీ తరువాయి

కోరట్లగూడెం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో అశ్వరావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గువ్వలగూడెం గ్రామంలో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు 75 లక్షల రూపాయలు, లింక్ రోడ్డు నిర్మాణ పనులకు 13.5 కోట్ల రూపాయలు, మొత్తం దాదాపు 14 కోట్ల 25 లక్షలు రూపాయలను వివిధ రూపాల్లో ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మన ప్రభుత్వం పేదవాడి కన్నీరు తుడిచే విధంగా, పేదవాడికి అండగా, పేదవాడికి సహాయం చేసే విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం తీసుకొని రావడం జరిగిందని అన్నారు. 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్, పేదోడికి జబ్బు చేస్తే 10 లక్షల రూపాయల వరకు మెరుగైన వైద్యం అందించేందుకు రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్యక్రమం, ఆడబిడ్డలు ఎంత దూరం ప్రయాణం చేసినా ఉచితంగా బస్సులో ఒక్క రూపాయి చార్జీ లేకుండా ఉచిత బస్సు సౌకర్యం, ఆనాటి ప్రభుత్వం పది సంవత్సరాలలో 17 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేస్తే మన ఇందిరమ్మ ప్రభుత్వం 10 నెలల్లోనే 21 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిందని అన్నారు. మన ప్రభుత్వం రైతులకు సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ అదనంగా అందిస్తున్నదని, ఉగాది నుండి పేదలకు సన్న రకం బియ్యం సరఫరా చేస్తున్నదని, గత పది సంవత్సరాల్లో కొత్త రేషన్ కార్డు గాని కొత్త పేర్లు రేషన్ కార్డులో చేర్చడం కానీ జరగలేదని, మన ఇందిరమ్మ ప్రభుత్వంలో మంజూరు చేసుకున్నామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఇల్లు అంటేనే ఇందిరమ్మ ప్రభుత్వం అని, అటువంటిది మొదట విడత రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇళ్ళు 22 వేల 500 కోట్ల రూపాయలతో అద్భుతంగా ప్రతి నియోజక వర్గానికి 3 వేల 500 ఇల్లు ఇచ్చామని, గువ్వలగూడెంలో ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన చేసుకుంటున్నామని అన్నారు. గ్రామాలలో ఇల్లు ఇవ్వాల్సిన అర్హులైన వాళ్ళు మిగిలి ఉన్నారని, వారికి ఇల్లు రాలేదని బాధపడాల్సిన అవసరం లేదని, రాబోయే మూడున్నర సంవత్సరాలలో నాలుగున్నర లక్షలతో కలిపి 20 లక్షల ఇందిరమ్మ ఇల్లు కట్టాలన్నదే మన ప్రభుత్వం యొక్క ఆలోచనని, అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటి కార్యక్రమానికి హాజరు కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాను అభివృద్ధి లో మరింత ముందుకు తీసుకుని వెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ప్రజా ప్రతినిధులు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి., విద్యుత్, సంబంధిత శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ డైరెక్టర్ (పా)గా బాధ్యతలు చేపట్టిన గౌతమ్ పొట్రు

మొదటి పేజీ తరువాయి



అనంతరం డైరెక్టర్ (పా) పర్సనల్ డిపార్ట్మెంట్ జనరల్ మేనేజర్ కవితా నాయుడు మరియు ఐఆర్, పిఎం వింగ్, ఈఆర్పి, సూపర్ బజార్ ల అధికారులతో డిపార్ట్మెంట్ల వారీగా వారు నిర్వర్తించే పనులపై వివరాలను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిఎం (పర్సనల్)ఐఆర్, పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్)ఆర్సి బెనెడిక్ట్ నికోలస్, జిఎం(పర్సనల్) జి.వి.కిరణ్ కుమార్, హెచ్ఓడి ఈఈ సెల్, ఎండి సూపర్ బజార్ ఏజీఎం మురళీధర్, ఏజీఎం(పర్సనల్) పిఎం వింగ్ జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం (పర్సనల్) ఐఆర్ వింగ్ అజయ్ కుమార్, డిజిఎం (పర్సనల్) వై.వి.ఎల్. వరప్రసాద్, ఎస్.వేంకటేశ్వర రావు, బి.రాజ గోపాల్ పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో మిషన్ శానిటేషన్ ప్రారంభం



**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ (జిజిహెచ్ )లో పరిశుభ్రత, పారిశుధ్య పనులను మరింత సులభతరం చేయడానికి జిల్లా కలెక్టర్ వినూత్నమైన మెషిన్ శానిటేషన్ ఆలోచనను అందించారు. ఈ ఆలోచనను అమలు చేయడంలో భాగంగా, వెంటనే డిఎంఎఫ్ నిధుల ద్వారా మంజూరు కల్పించి, అవసరమైన యంత్రాలను పొందేందుకు చర్యలు తీసుకున్నారు.ఇందులో భాగంగా స్క్రబ్బింగ్ మెషిన్, మాన్యువల్ స్వీపర్, హై ప్రెషర్ వాషర్ యంత్రాలను హాస్పిటల్కు అందించారు.ఈ యంత్రాలు ఇటీవల హాస్పిటల్కు డెలివరీ అయ్యి, వినియోగానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకుని ప్రస్తుతం ఇవి ప్రత్యక్షంగా వినియోగంలోకి వచ్చాయి. దీంతో ఆసుపత్రిలో పారిశుధ్య ప్రమాణాలు మరింత మెరుగ పుతాయి, కార్మికుల శ్రమ తగ్గుతుంది. రోగులకు శుభ్రమైన వాతావరణం అందుతుంది.ఈ సందర్భంలో జిజి హెచ్ కొత్తగూడెం తరపున సూపరింటెండెంట్ కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు ఆయన చూపిన చొరవ ప్రశంసనీయం.

### డిప్యూటీ జిఎంగా బాధ్యతలు చేపట్టిన జివి మోహన్ రావు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్న్యూస్)-** ఇల్లందు ఏరియా డిప్యూటీ జిఎం (పర్సనల్)గా పని చేస్తున్న గామలపాటి వెంకట మోహన్ రావు బదిలీ పై కొత్తగూడెం ఏరియా డిప్యూటీ జిఎం (పర్సనల్)గా సోమవారం విధులలో చేరారు.ఈ సంధర్భంగా కొత్తగూడెం ఏరియా లోని పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు, సిబ్బంది, జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు వారికి పుష్ప గుచ్చంతో స్వాగతించారు. డిప్యూటీ జిఎం (పర్సనల్) అందరి పరస్పర సహకారం తో నిజాయితీ గా



పనిచేస్తూ, ఏరియా లోని పర్సనల్ డిపార్ట్మెంట్ పనులను పూర్తిచేస్తామని, ఉద్యోగులను అనేక పర్యాయాలు కార్యాలయాలకు రానివ్వకుండా వారి సమస్యలను త్వరితగతిన పూర్తిచేయుటకు తనవంతు కృషి చేస్తానాని ఆయన అన్నారు. ఈ కార్యక్రమములో డివై పి.ఎం గోవర్ధన హరీష్, సీనియర్ పిఓలు మజ్జి.మురళి, మొహమ్మద్ మాథీన్ హుస్సైన్, జిఎం ఆఫీస్ ఫిట్ సెక్రెటరీలు ఏఐటియూసి యూనియన్ కే. సౌజన్య, ఐఎన్టియూసి యూనియన్ సిహెచ్.సాగర్, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 17, జూన్, 2025

# నూతన ఓసి పనులను అడ్డగించిన అఖిలపక్ష నేతలు

### జీకే ఓసి నిర్వాసితుల సమస్యలుపరిష్కరించాకనే పనులు చేపట్టాలి



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)** - సింగరేణి కాలరీస్ నూతనంగా చేపట్టబోతున్న జె కె ఓసీ విస్తరణ పనులు వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ పనులను అడ్డగించారు. ఓసి ప్రారంభించడానికి ముందు భూ నిర్వాసితుల సమస్యలను తేల్చాలని డిమాండ్ చేశారు. ఈ మేరకుఅఖిలపక్ష నాయకులు సోమవారం పూసపల్లి అడివి,పొలాలలో డోజర్ తెచ్చి పనులు చేస్తున్న విషయం తెలుసుకొని కొంతసేపు పనులను అడ్డగించి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్వాసితకు 2013 చట్ట ప్రకారం పరిహారం చెల్లించాలని, సింగరేణి క్వార్టర్లలో నివసిస్తున్న వారికే అప్పగించాలని, ఓసీ ప్రభావిత ప్రాంతాల్లో త్రాగు నీరు, పారిశుధ్యం, రోడ్లు,డ్రైనేజీ పనులు ఇందిరమ్మ ఇళ్లు సింగరేణి సంస్థ ద్వారానే నిర్మించాలని కోరారు. నిర్వాసితులకు ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధిని కూడా సింగరేణి సంస్థ మౌలిక సదుపాయాలు కల్పించాలని, నిరుద్యోగ యువత కు ఉద్యోగ ఉపాది అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పై సమస్యలు పరిష్కరించకుండా ఓసీ పనులు సాగనివ్వమని హెచ్చరించారు. సింగరేణి ఎస్ఓటు జీఎం రామస్వామి, ప్రాజెక్ట్ అధికారి, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, ఇల్లందు ఎస్ఐ హసీనా వారి పోలీస్ సిబ్బంది, ఎస్, పీసీ సెక్యూరిటీ సిబ్బంది, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కామేశ్వరరావు భారీ స్థాయిలో మోహరించారు. అయినా అఖిలపక్షం పట్టు విడవకుండా డోజర్ ఎదుట నిలబడి నిరసన తెలిపారు. దింతో సింగరేణి అధికారులు పోలీస్ రెవెన్యూ అధికారులు వెను తిరిగి వెళ్లారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నేతలు అబ్దుల్ నబి, పూనెం సురేందర్, మంచాల వెంకటేశ్వర్లు,వెన్నంపల్లి శ్రీనివాస్, హరికృష్ణ, దనసరి రాజు, తాండ్ర నాగరాజు, సదరం మహేష్, చందవత్ రమేష్, గుళ్ళ మొగిలి, గుళ్ళ సదయ్య,లాలు,సత్యనారాయణ, రాజు ,తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంవత్సరంగా గుర్తించడం హర్షనీయం

### రైతు ప్రపంచానికి వెన్నెముక... మండే

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** - అంతర్జాతీయ వేదిక (యుఎన్ సిఓ) సహకార సంఘాన్ని సహకార సంవత్సరంగా గుర్తించడం హర్షినియమని, యుఎన్సిఓ గుర్తించడం అంటే రైతును గుర్తించడమేనని సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు అన్నారు. సోమవారం మండలంలోని నంద తండా పంచాయతీ పరిధిలోని హౌసింగ్ బోర్డు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతర్జాతీయ వేదిక మన సహకార రంగాన్ని గుర్తించి, సహకార వ్యవస్థ అభివృద్ధి కొరకు ఈ సంవత్సరం ను సహకార సంవత్సరం గా నిర్ణయించటం మంచి తరునమని, రైతు మన దేశానికే కాకుండా ప్రపంచానికే వెన్నుముకఅని అటువంటి రైతును యుఎన్సిఓ గుర్తించడం హర్ష నియమన్నారు.సహకార వ్యవస్థ అభివృద్ధి అంటె ప్రాథమికంగా రైతు అభివృద్ధి అని,రైతు బాగుంటేనే గ్రామాలు,పట్టాణాలు, రాష్ట్రాలు, దేశాలు బాగుంటాయన్నారు. ఈ సంవత్సరం రైతులందరికి వ్యవసాయం లో మంచి పంటలు పండాలని కొత్తగూడెం సంఘంను ఎఫ్పిఓ నమోదు చేయటం వలన రైతులకు మరింత మేలు జరుగుతుందన్నారు. ఎఫ్పిఓ ద్వార సుజాతనగర్ మండలంలో 700 మంది రైతుల వద్ద నుండి రూ. 2500 వాటధనం క్రింద డిపాజిట్ చేస్తే కేంద్ర ప్రభుత్వం కూడా అంతే వాటధనం జమ చేస్తూందని, ఆ వాటధనం తో రైతులకు మరింత చౌక ధరలకు ఎరువులు విత్తనాలు, పురుగు మందులు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. రైతులకు అవసరమైన ట్రాక్టర్లు, వరి కోసే యంత్రాలు ఇతర వ్యవసాయ పరికరాలు కుడా ఈ ఫ్పి ఓద్వార అందుబాటులో ఉంచుతామని రైతులు ఆదునిక పద్దతిలో వ్యవసాయ చేసి మరింత లాబాలు అర్జించి, రైతు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గత సంవర్సరం కొత్తగూడెం సంఘం ద్వార సుమారు రూ 2 కొట్ల 50 లక్షల విలువగల ఎరువులను ఎంఆర్పి ధరలకు సరఫరా చేయటం జరిగిందని తెలిపారు. ఈసంవత్సరం కూడా రైతులకు సబ్సిడి పై పచ్చిరొట్ట విత్తనాలను తక్కువ ధరలకు అందుబాటులో ఉంచుతామన్నారు. ధరలకు ఎరువులు అందుబాటులో ఉంచుతామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సొసైటి ఉపాధక్షులు కూచిపూడి జగన్నాధ రావు, సొసైటి డైరెక్టర్లు బండి అమృతరావు, గుగులోతు చందర్, కర్నాటకపు రాంచందర్రావు, తిట్ల విజయకూమారి, సంఘ సెక్రటరి పండ్లసారయ్య, రైతులుపాల్గోన్నారు.




# సంక్షేమ బోర్డును కార్మిక శాఖా నిర్వహించాలి





### ఏఐటీయూసీ బిడబ్ల్యు సి జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)** - తెలంగాణ భవన నిర్మాణం కార్మిక సంక్షేమ బోర్డును ప్రైవేటీకరణ ఆపాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు వేల్పుల మల్లికార్జున్ డిమాండ్ చేసారు. ఈమేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ డి వేణుగోపాల్, జిల్లా లేబర్ కమిషనర్ ఎండి షర్ఫుద్దీన్లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును 2009 నుండి 2024 వరకు విజయవంతంగా నడిపించిన కార్మిక శాఖ నేడు పలు రకాల సమస్యలు చూపి ప్రైవేటీకరణ చేసేందుకు ఈ నెల 4న నోటిఫికేషన్ జారీ చేసిందని తెలిపారు. ఈ నోటిఫికేషన్ను పోరాటాలతో అడ్డుకుంటామని, కార్మికశాఖ ఆధ్వర్యంలోనే సంక్షేమ బోర్డు నిర్వహించాలని, కార్మిక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోరికృష్ణ, జిల్లా నాయకులు దారావత్ గోపి నాయక్, పెనుమడి పున్నయ్య, జన్నోజు శంకరాచారి, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు ఏరియా అధికారుల సమస్య పై జి. యంకు వినతిపత్రం

**ఇల్లందు, సూర్య,(మేజర్ న్యూస్)** సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియాలో పనిచేస్తున్న అధికారుల సమస్యలపై ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు ఏజీ శివప్రసాద్ జయం కృష్ణయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ వినతి పత్రంలో పిఆర్పి సమస్య గురించి, అలాగే ప్రమోషన్లు మరియు ట్రాన్స్ఫర్‌లు పారదర్శకంగా ఉండాలనీ కోరారు. తదుపరి కార్యచరణంగా ఈ నెల 24న బ్లాక్



బ్యాడ్జెస్ తో నిరసన, జూలై ఒకటవ తేదీన రిలే నిరాహార దీక్ష, జూలై 7వ తేదీ నుండి వర్క్ టు రూల్ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# ఇంకుడు గుంటలను పరిశీలించిన డిఆర్డిఏ టెక్నికల్ అసిస్టెంట్



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)**- జల శక్తి అభియాన్ పథకం కింద ఇల్లందు మున్సిపాలిటీ లో నిర్మించిన ఇంకుడు గుంటలను డిఆర్డిఏ సెంట్రల్ టీమ్ కు చెందిన టెక్నికల్ అసిస్టెంట్ రాజు సోమవారం పరిశీలించారు. పట్టణములోని 24 వార్డులలో 155 ఇంకుడు గుంటలను తవ్వించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ తెలిపారు. ఇంకుడు గుంటల ప్రాధాన్యతను గురించి ఇంటి యజమానులకు క్లుప్తంగా వివరించడం జరిగిందని, ఈ మేరకు కొందరు ఇంటి యజమానులు సొంతగా ఇంకుడు గుంటలను నిర్మించుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ డి ఈ మురళి, వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# రెడ్యాలపాడులో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం..




**దమ్మపేట, సూర్య(మేజర్న్యూస్)**- మండల పరిధిలోని నాగుపల్లి అంగన్వాడి సెక్టార్‌లోని రెడ్యాల పాడు గ్రామంలోని అంగన్వాడి సెంటర్‌లో సోమవారం అమ్మ మాట అంగన్వాడి బాటా కార్యక్రమం సెక్టర్ సూపర్వైజర్ మడకం సత్యవతి, స్థానిక అంగన్వాడీ టీచర్ సోయం సూరమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బడి ఈడు పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు ఈ క్రమంలోనే అమ్మ మాట అంగన్వాడి బాట అంటూ నినాదాలు చేస్తూ గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా జన్మదిన వేడుకలు



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)** - మండల కేంద్రంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులందరూ కలిసి కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంలో వారుమాట్లాడుతూ మెచ్చా ఇలాంటి పుట్టినరోజులు మరిఎన్నో జరుపుకోవాలని, రాజకీయంగా మంచి పదవలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దొడ్డా రమేష్,మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన యేసు బాబు, మండల పార్టీ రైతు సంఘం అధ్యక్షులు అంకత ఉమ మహేశ్వరావు, మాజీ ఎంపీటీసీ జలగం వాసు, నాయకపోడు సంఘం జిల్లా అధ్యక్షులు రావుల శ్రీనివాసరావు, నాయకులు తుమ్మల లక్ష్మనరావు, చీకటి రామయ్య, బేతిని నాగేశ్వరావు, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు, మండల యూత్ అధ్యక్షులు సత్య, మాజీ సర్పంచ్ ఉయ్యాల చిన వెంకటేశ్వరావు, మండల నాయకులు సోయం రాజు, అబ్దుల్ జిన్న,మాజీ కో ఆప్షన్ ఎంపీటీసీ బుడే, పాస్యం ప్రసాద్, కోర్స వెంకటేశ్వరావు, బలుసు గోపి, పాకనాటి శ్రీనివాసరావు,వల్లెపు నాగేశ్వరావు, మాజీ సర్పంచ్ గాంధీనగర్ శ్రీను,కేసిని మధు, నాగయ్య, తోలేం మల్లేశ్వరావు,శ్రీను,మద్దెల పుల్లారావు, సున్నం నరేందర్, వాడపల్లి నాని,నాగరాజు, శేషాద్రి,నాచారం శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తగిలి వ్యక్తి మృతి



**టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్)** - మండలపరిధిలోని రేగులతండాలో కరెంటు షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. టేకులపల్లి ఎస్ఐ.ఎ.రాజేందర్ కథనము ప్రకారము రేగుల తండకు చెందిన తేజావత్ కిషన్(55) ఉదయం స్నానం చేసి ,దండం మీద బట్టలు తీస్తుండగా కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీస్ సిబ్బంది ఇంటికి ఉన్న పవర్ ఆఫ్ చేసి, మృతున్ని బయటకి తీసుకువచ్చినట్లు తెలిపారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతునికి భార్యతో పాటు పిల్లలు ఉన్నారు. మృతుడుటేకులపల్లి ఉమ్మడి గ్రామ పంచాయతీ లో(మాజీ) వార్డు సభ్యుడుగా పనిచేశాడు.

# పెనగడపలో వైట్ టీ షర్ట్ అవగాహన కార్యక్రమం

## పాఠశాలలో మొక్కలు నాటిన కాంగ్రెస్ నాయకులు



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని పెనగడప గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో జిల్లా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వైట్ టీ షర్ట్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ పాఠశాలలో అవసరమైన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలతో ముచ్చటించిన అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు దేశంలో పెరుగుతున్న సామాజిక, ఆర్థిక పరమైన అసమానతలను వ్యతిరేకిస్తు దేశ ప్రజలంతా ఒక్కటే అనే నినాదంతో సామాజిక సమానత్వం కోసం పోరాడి, అన్ని రకాల వివక్షలను తిరస్కరిస్తు మేమంతా ఒక్కటే అనే నినాదంతో తెల్లటి టీ-షర్టులు ధరించి ఉద్యమం చేస్తున్నామన్నారు. విద్యార్థి దశ నుంచే సమాజంపై స్పష్టమైన అవగాహనా పెంచుకోవాల్సిన అవసరాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీలు, రామ్మూర్తి, మతిన్, పవన్, ప్రణయ్, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతడుపుల శివకుమార్, మాలోత్ శివనాయక్, శ్రీకాంత్, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పాఠశాలల్లో ప్రవేశానికి ఎంపికలు ఎంఈఓ



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ క్రీడా పాఠశాలల్లో (హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్) 2025–26 విద్యా సంవత్సరానికి 4వ తరగతికలో ప్రవేశాల కొరకు ఈ నెల 19వ తేదీన అశ్వాపురం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మిట్టగూడెంలో సంబంధిత క్రీడాంశాలలో పోటీలు నిర్వహించబడతాయని మండల విద్యాశాఖాధికారి వి.వీరాస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారు జిల్లా స్థాయికి ఎంపిక చేయబడతారన్నారు. ఈ పోటీల్లోపాల్గొనే బాల బాలికలు తమ వివరాలను ఆన్లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకొని,ఆ ప్రింట్ ను ఈ నెల 18వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలమిట్టగూడెంలో అందజేయాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9959087110 మొబైల్ నంబర్ ని సంప్రదించాలని కోరారు.

# సింగరేణి నూతన డైరెక్టర్ (పా)ను కలిసిన ఏఐటియుసి నాయకులు



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ డైరెక్టర్ పర్సనల్ అండ్ వెల్ఫేర్ (పా ) బాధ్యతలు స్వీకరించిన గౌతమ్ పొత్రు ను సోమవారం యూనియన్ సెంట్రల్ కమిటీ, ఇల్లందు బ్రాంచ్ కమిటీ వారు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలు కార్మికుల అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం స్పందించిన పా సమస్యల పరిష్కారంకొసం, సంస్థ పురోభివృద్ధి కొరకు కలిసి పనిచేద్దామని వారు తెలిపారు. ప్రధానంగా ఇల్లందు జేకెఓసి బొగ్గు తీసేపనులు సింగరేణి చేపట్టాలని వారి దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, దాసరి రాజారాం, వైవీ రావు, రాంగోపాల్, అజ్మీరా కిషోర్, సామల రాము తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని టేకులపల్లి సెక్టార్లో సిడిపిఓ కేఎం తార ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. టేకులపల్లి లోని మూడు సెంటర్లలో అక్షరాభ్యాసం చేసి , ర్యాలీ నిర్వహించారు. పూర్వ ప్రాథమిక విద్య పిల్లల సమగ్రాభివృద్ధికి పునాది వేస్తుందనీ ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ తార అన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ అనురాధ, టీచర్ ఇందిరమ్మ, ఆయా నాగమణి, పిల్లలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవ కార్యక్రమాలు






**దమ్మపేట, సూర్య (మేజర్న్యూస్) –** మండల కేంద్రంలో వాసవి క్లబ్ గ్రేటర్ దమ్మపేట ఆధ్వర్యంలో సోమవారం పలు సేవ కార్యక్రమాలు నిర్వహించారు. డాన్ టు డస్క్ 2025 లో భాగంగా దమ్మపేట స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం ముందు స్వాగతం సుస్వాగతం నేమ్ బోర్డ్,బంజారా కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేసారు. అనంతరం స్థానిక వాసవి భవన్ లో దమ్మపేట గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ మహేష్ ను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ పొట్టి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ సేవలో వాసవి క్లబ్ ముందుంటుందని డాన్ టు డస్క్ భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కో- ఆర్డినేటర్స్ దారా మల్లికార్జునరావు, అత్తులూరి పురుషోత్తమరావు రీజనల్ చైర్మన్ భోగవల్లి రాంబాబు వాసవి క్లబ్ గ్రేటర్ అధ్యక్షులు మండవల్లి సురేష్ సెక్రెటరీ చారు గుండ్ల ప్రదీప్ ట్రెజరర్ దొడ్డా వినోద్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి రాంబద్రం, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

# కేటీపీఎస్ 5,6వ దశ నిర్మాణ కార్మికుల దీక్ష శిబిరాన్ని సందర్శన కోనేరు చిన్ని





**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –** గత 83 రోజులుగా కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ (కేటీపీఎస్) పాండురంగాపురం సెంటర్ లో దీక్ష చేస్తున్నటువంటి 5,6వ దశ నిర్మాణ కార్మికుల దీక్ష శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ(చిన్ని) సందర్శించారు.ఈ సందర్భంలో వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి తప్పనిసరిగా పరిష్కరిస్తామని వారితో దీక్షను నిమ్మరసం ఇచ్చి విరమింప చేసి 5,6వ దశ చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్రావుని కలిసి కార్మికుల సమస్యలపై వినతి పత్రం అందజేసారు.ఈ సందర్భంగా కోనేరు చిన్ని మాట్లాడుతూ గత 10 ఏళ్లుగా టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల 5,6వ దశ నిర్మాణ కార్మికులకు అన్యాయం జరిగిందన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వం తప్పుడు నిర్ణయాల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు.పాత ప్లాంట్ మూసి వేయడం వలన ఇక్కడ పనిచేస్తున్న వేలాది కార్మికులనుభద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బి.టి.పి.ఎస్), యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వై.టి.పి.ఎస్) బదిలీ పై వెళ్లిపోయారు. తక్షణమే కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ కుడా కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందించారు. వారు కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. వారు నేరుగా ముఖ్యమంత్రితో మాట్లాడి న్యాయం చేస్తామని వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సంవిధాన్ కమిటీ నాయకులు ఏనుగుల అర్జున్ రావు,గూగుల్ కృష్ణ, దేవీలాల్ నాయక్, గణేష్, అరుణ్,లాల్ సింగ్ నాయక్, జే.ఏ.సీ నాయకులు వి.హతిరామ్, బి.మురళీకృష్ణ, భూక్యా లక్ష్మణ్ నాయక్, ఆలేటి చంటి, వివిధ సంఘాల నాయకుల, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియా నానో డీఏపితో రైతుకి అధిక దిగుబడి... అధిక లాభం.

## బేతంపూడి పిఎసిఎస్ అధ్యక్షులు లక్కినేని సురేందర్.



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) –** రైతులు అన్ని రకాల వరి, మిర్చి, పత్తి, వ్యవసాయ సాగుబడిలో పావు భాగం ఖర్చుగల నానో యూరియా, నానో డిఏపి వాడి అధిక దిగుబడి పొందాలని బేతంపూడి పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్ సోమవారం బేతంపూడి పిఎసిఎస్ భవన ఆవరణలో రైతులను ఉద్దేశించి మాట్లాడారు. లీటర్ బాటిల్ నమూనాతో లిక్విడ్ రూపంలో ఉన్న నానో డీఏపీ నానో యూరియా రెండు బాటిల్స్ ను కలిపి ఒక ఎకరంలో నాటు వేసిన 20 రోజుల తర్వాత ఒకసారి పిచికారి చేస్తే రూ.825 లు ఖర్చు అవుతుందని ఈ విధంగా ఎకరానికి నాలుగు సార్లు పిచకారి చేస్తే సుమారు నాలుగువేల ఖర్చుతో అధిక దిగుబడి వచ్చి రైతుకు లాభం చేకూరుతుందన్నారు . డీఏపీ యూరియా బాటిల్ జేబులో పెట్టుకుని లేదా చిన్న సంచిలో తీసుకపోవచ్చుని, రవాణాచార్జి ఉండదని ఆయన అన్నారు. రైతులు స్వయంగా తమ సాగుబడిలో ఉన్న వ్యవసాయంలో పిచికారి చేయవచ్చని తెలిపారు. డ్రోన్ ద్వారా పిచికారి చేయదలచిన రైతులకు ఒక మనిషి సహాయం మాత్రమే అవసరమవుతుందని ఆయన తెలిపారు. అదే పాత పద్ధతి ద్వారా యూరియా బస్తాలను 20:20, 50 కేజీ ల కాంప్లెక్స్ బస్తాలను కలిపి ఎకరానికి వేస్తామని ఇది వ్యయ ప్రయాసలకు లోన అవుతూ ఎకరానికి సుమారు పదివేల ఖర్చు చేయవలసి వస్తుందన్నారు. యూరియా డిఏపి బస్తాలను ఇంటి వద్దకు తీసుకెళ్తే రవాణా ఖర్చుతోందని ఇంటి దగ్గర వేసిన యూరియా కాంప్లెక్స్ బస్తాలను పొలం దగ్గర తీసుకువెళ్లాలంటే మరింత ఖర్చువుతుంది అని తెలిపారు. ఇలా బస్తాల మోత బరువు లేకుండా నానో డీఏపి నానో యూరియాను లిక్విడ్ రూపంలో ఉన్న లీటర్ బాటిల్ లను చిన్న సంచిలో వేసుకొని తీసుక వెళ్లడానికి రైతులకు అనువుగా ఉంటుందని ఒక ఎకరానికి నాలుగు సార్లు పిచ్చకారి చేస్తే సుమారు రూ 4000 ఖర్చు వస్తుందని, అదే పాత పద్ధతిలో యూరియా 20 :20 కాంప్లెక్స్ 50 కేజీలను కలిపి ఎగరానికి నాలుగు సార్లు పిచికారి చేస్తే రూ 10,వేలు దాకా ఖర్చు వస్తుందని పేర్కొన్నారు. కనుక రైతులందరూ నానో డీఏపీని నానో యూరియాను తీసుకెళ్లి ఎకరానికి నీళ్లు పెట్టినాలుగు సార్లు పిచికారి చేసి మీరు వేసిన పత్తి, మిర్చి, వరి అధిక దిగుబడి వస్తుందని దీంతో ప్రతి రైతు లాభ పడతాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సెక్రటరీ చారి, సేల్స్ ఇంచార్జ్ వెంకటేశ్వర్లు సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు ఏరియాలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**ఇల్లందు సూర్య, జూన్ 16 ( మేజర్ న్యూస్)** ఈ నెల 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ప్రభుత్వము,కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు కోల్ ఇండియా అనుబంధ సంస్థల బాట్ క్యాంపుల నిర్వహణ లో భాగముగా సోమవారం ఇల్లందు ఏరియాలోని మైన్స్ అండ్ డిపార్టమెంట్స్ జిఎం కార్యాలయంలో యోగా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.అదే విధంగా ఈనెల 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున ఉదయం ఇల్లందు ఏరియా ఉద్యోగులచే మెగా యోగా కార్యక్రమం నిర్వహించబడుననీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని మైన్స్, డిపార్ట్మెంట్ల అధికారులు, ఉద్యోగులు యోగా మాస్టర్ పాల్గొన్నారు.

# సిపిఐ చింతకాని మండల కార్యదర్శిగా దూసరి గోపాలరావు......


మండల కార్యదర్శి దూసరి గోపాలరావు




సహాయ కార్యదర్శులు అబ్బూరి మహేష్. మార్గం శ్రీనివాస్

**చింతకాని సూర్య మేజర్ న్యూస్ :**
చింతకాని మండలం భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మండల కార్యదర్శిగా నేరడ గ్రామానికి చెందిన దూసరి గోపాల్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా రాఘవపురం గ్రామానికి చెందిన అబ్బూరి మహేష్ బస్వాపురం గ్రామానికి చెందిన మార్గం శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం సీపీఐ 17వ మండల మహాసభ మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలోని కామ్రేడ్ బాల నాగేందర్ రెడ్డి మీటింగ్ హాల్లో నిర్వహించారు . ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి భాగం హేమం తరావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి హాజరయ్యారు. తనపై నమ్మ కంతో మండల కార్యదర్శిగా అవకా శం కల్పించిన పార్టీ నాయకులకు దూసరి గోపాలరావు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గోపాలరావు మాట్లాడుతూ.. పేద ప్రజల అండగా ఎర్ర జెండా ఉంటుందని, అదే మా ఎజెండా అని తెలిపారు. పార్టీ నిర్మాణం కోసం ప్రజాసంఘాల నిర్మాణం కోసం మేమందరం కష్టపడి పనిచేసి పేద ప్రజలకు కష్టజీవులకు కర్షకులకు రైతులకు ఏ సమస్య వచ్చినా అండగా నిలబడి పోరాడుతామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ బలోపేతం కోసం మరింత కృషి చేస్తానని అన్నారు.

# పటిష్టవంతంగా మున్నూరు కాపు సంస్థాగత ఎన్నికలు







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఈ రోజు ఖమ్మం త్రీ టౌన్ ప్రాంతంలోని ఆర్.జె.సి కృష్ణ నివాసంలో మూడో పట్టణ మున్నూరు కాపుల సమావేశం జరిగినది. ఈ సమావేశంలో త్రీ టౌన్ పట్టణమునకు చెందిన 13 డివిజన్ల అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకోవడం జరిగినది. వీరికి రాష్ట్ర అధ్యక్షుడుని ఎన్నుకునే అవకాశం కలదు. దీనిలో భాగంగా 3 టౌన్ ప్రాంతంలోని మున్నూరు కాపు ప్రముఖులు ఆర్.జె.సి కృష్ణ, కొత్త సీతారాములు, మెంతుల శ్రీశైలం, తాలూరు హనుమంతరావు, కనకం జనార్దన్, గీత వెంకన్న, తోట వీరభద్రం, మాటేటి నాగేశ్వరరావు, కనకం భద్రయ్య, సముద్రాల శ్రీను, జంగిలి రమణ, ఎస్పి రమణ, కుమ్మరికుంట్ల వెంకట రమణ, మూలగుండ్ల శ్రీహరి, గుండాల అప్పారావు, కిషన్ మొదలగు వారు హాజరైనారు. ఈ సందర్భంగా రాబోయే కాలంలో మున్నూరు కాపులు ఖమ్మం జిల్లాలో శక్తివంతంగా తయారు కావాలని దానిలో భాగంగా డివిజన్ నుండి రాష్ట్ర స్థాయి వరకు కొత్త కమిటీలను తయారు చేసుకోవాలని ప్రత్యేకంగా స్థానిక సంస్థల్లో అత్యధికంగా గెలుచుకొని మున్నూరు కాపుల శక్తిని తెలియజేయాలని నిర్ణయించ ుకున్నారు.17వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: పగడాల మోహన్ రావు, సెక్రటరి: సుంకర పుల్లారావు,27వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: మూగల శ్రీనివాస్, సెక్రటరి: ముత్యం రామకృష్ణ,26వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: దేవరపల్లి ప్రసాద్, సెక్రటరి: సముద్రాల శ్రీను,29వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: మొగిలిసెట్టి అశోక్, సెక్రటరి: దేవరపల్లి సాయి ప్రసాద్,30వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: నూనె నందు, సెక్రటరి: అరవపల్లి వేణుగోపాల్,31వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: యర్రా మల్లిఖార్జున్, సెక్రటరి: ఆవుల శ్రీను,32వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: కుమ్మరికుంట్ల సత్యనారాయణ, సెక్రటరి: రాగవరపు ప్రసాద్,33వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: మార్తా నరసింహారావు, సెక్రటరి: అల్లం వీరభద్రం, 34వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: కోయల వీరభద్రం, సెక్రటరి: తోట రంగారావు, 35వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: మలిసెట్టి నగేష్, సెక్రటరి: వెన్నా పందు,36వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: వెనిగెల్ల బాస్కర్, సెక్రటరి: బండి వెంకటేశ్వర్లు,46వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: వేముల సత్యనారాయణ, సెక్రటరి: బబ్బూరి చైతన్య,47వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: మాటేటి రామారావు, సెక్రటరి: నాలం గోపి, 48వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: షాబాసు వెంకట రమణ, సెక్రటరి: ఆకుల సత్యనారాయణ.

# అంగన్‌వాడీలలో అక్షరాభ్యాసం

## -అంగన్‌వాడిలో ప్రోత్సహక బహుమతులు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి జూన్16)మండలంలో అంగన్‌వాడీ కేంద్రాలలో అక్షరాభ్యసన కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. మూడేండ్లు నిండిన చిన్నారుల చేత గుడి, బడులలో వేదపండితులు, పెద్దల ఆశీర్వాదంతో అక్షరాభ్యాసాన్ని చేయించారు. ప్రయివేటుకు ధీటుగా సకల సదుపాయాలు కల్పించిన అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలను చేర్పించిన తల్లిదండ్రులకు ప్రోత్సహక బహుమతులు అందజేశారు. మాణిక్యారం రామాలయంలో ఏర్పాటు చేసిన అక్షరాభ్యసనం శాస్త్రోపేతవేతంగా నిర్వహించారు. వేద పండితుల మత్రోచ్ఛరణ మధ్య పిల్లల చేత అక్షరాలను దిద్దించారు. 22 మంది పిల్లకు అక్షరాభ్యసనం చేయించారు. పోలంపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో పిలలకు ఎల్‌కేజీ పుస్తకాలుపై తల్లులకు అవగాహన, గర్భిణీలకు ఏఎఫ్ మత్రాల పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్లు గీతాబాయి, మాలతి, వైద్యరాలు డాక్టర్ సంధ్య, హెచ్ఎంలు రమేష్, కార్యదర్శి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**గాదెపాడు పాఠశాలలో అక్షరాభ్యసం**
గాదెపాడు ప్రాథమికొన్నత పాఠశాలలో పిల్లలతేచ సాముహిక అక్షరాభ్యసన కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లల చేత పలకలపై అక్షరాలు దిద్దించి సంబురాన్ని జరిపారు. ఈకార్యక్రమాలలో హెచ్ఎం మల్లేశ్వరారావు, ఎస్ఎంసీ చైర్మన్ ప్రమీళ మాజీ సర్పంచ్ కేలోత్ స్వప్న, స్పెషల్ ఆఫీసర్ నాగయ్య, కార్యదర్శి కృష్ణ, ఉపాధ్యాయులు మంగీలాల్, కిషన్, బిక్కు, మురళి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో వైరాఎస్ఐ పుష్పాల రామారావు

## -6 మంది దివ్యాంగులుకు కృత్రిమ కాళ్ళు ఏర్పాటు



**వైరా టౌన్(సూర్య న్యూస్)**
విధి వారి జీవితాలతో ఆటలాడుకుంది. ప్రమాదాలు, అనారోగ్య పరిస్థితులలో కాళ్ళు కోల్పోయి దివ్యంగులుగా మారిన ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలువురికి వైరా ఎస్ ఐ పుష్పాల రామారావు చొరవతో అదునాతన కృత్రిమ కాళ్ళను అందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాములోని గుంటూరు జిల్లా మంగళగిరి లో రోటరీ క్లబ్ అఫ్ మంగళగిరి,రోటరీ క్లబ్ ఆఫ్ జుబ్లీహిల్స్ ల సౌజన్యముతో ఉచిత క్యాంపు ఏర్పాటు చేయగా క్యాంపు నిర్వాహకులతో మాట్లాడి అదే క్యాంపు లో ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం నుండి నుండి తాళ్లూరి జనార్దన్, కారేపల్లి మండలం నుండి గుగులోత్ సాలి, ఖమ్మం రూరల్ మండలం చింతపల్లి కి చెందిన కుక్క బాపు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలము మారుమూల ఆదివాసీ గూడెం గుండాల పాడు కు చెందిన కారం గంగరాజు,పాల్వంచ టౌన్ కు చెందిన మదుగుల చంద్రకళ, బూర్గంపహాడ్ మండలం పినపాక కు చెందిన మేకల కృష్ణఅర్జునరావు లు మధుమేహం,రోడ్డు ప్రమాదం, విద్యుత్ షాక్ ల వలన తమ కాళ్ళను కోల్పోయి తమ దైనందిన కార్యకలాపాలు కు ఇబ్బందులు ఎదుర్కుంట చేతి కర్ర పూతంగనో,కష్టంగా ఇంటివద్దనే ఉంటున్నారు.. వీరి వివరాలు తెలుసుకున్న వైరా ఎస్సైపుష్పాల రామారావు రోటరీ క్లబ్ మంగళ గిరి, సంప్రందించి వారి సహకారవుతో ఈ 6(ఆరుగురుకి ) కొలతలు చేపించి వీరికి అదునాతమైన ప్రొస్తేటిక్ కృత్రిమ కాళ్ళను ఏర్పాటు చేపించి సోమవారం మంగళగిరిలో అందించారు. తక్కువ బరువు, ఎక్కువ నాణ్యత ఉన్న ఈ కృత్రిమ ప్రొస్తేటిక్ కాలు తో.సాధారణ నడకతోపాటు ద్విచక్ర వాహనాలు కూడా నడపవచ్చు.ఈ ఆరుగురు దివ్యంగులు తమ కుటుంబాలతో వచ్చి స్థానిక వైరా పోలీస్ స్టేషన్ నందు ఎస్ ఐ పుష్పాల రామారావు ను మర్యాదపూర్వకంగా కలిసి స్వచ్ఛంద సంస్థ,రోటరీ క్లబ్ మంగళ గిరి, జూబ్లీహిల్స్ కు ఎస్సై పుష్పాల రామారావు కు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులతో ముఖ్యమంత్రి ముఖాముఖి

## - ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులు, అధికారులు.





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖాముఖి ప్రత్యక్ష ప్రసార కార్యక్రమానికి హాజరై పెనుబల్లి మండల రైతు సోదరులు వ్యవసాయ శాఖ అధికారులు వీక్షించారు. పెనుబల్లి మండలంలోని పెనుబల్లి, అడవి మల్లాల, కుప్పనకుంట్ల గ్రామాలలోని రైతు వేదికల నందు సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని 1031 వేదికలకు ముఖాముఖి అనుసంధానం ప్రత్యక్ష ప్రసారంలో భాగస్వాములై వీక్షించి విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏవీఎస్ ప్రసాద్ రాజు, వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 17 జూన్ 2025

# లాభసాటి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి...

**-సీఎం రేవంత్ రెడ్డి**
**-సంవత్సరంన్నర కాలంలో రైతుల సంక్షేమానికి 70 వేల కోట్ల వ్యయం**
**-నేటి నుండి 9 రోజుల వ్యవధిలో రైతుల ఖాతాలో రైతు భరోసా డబ్బులు జమ**
**-రైతులతో సీఎం రేవంత్ ముఖాముఖి కార్యక్రమానికి నేలకొండపల్లి రైతు వేదిక నుంచి హాజరైన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం బ్యూరో/నేలకొండపల్లి, సూర్య మేజర్ న్యూస్ జూన్ -16:** లాభసాటి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.సోమవారం రైతులతో సీఎం రేవంత్ ముఖాముఖి కార్యక్రమానికి నేలకొండపల్లి రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి హాజరయ్యారు.ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుంచి సీఎం రేవంత్ రెడ్డి 1034 రైతు వేదికల్లో నూతనంగా రైతు నేస్తం కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, సీఎస్ కె. రామకృష్ణా రావు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రైతుల ఆశీర్వాదం లేకపోతే ప్రజా ప్రతినిధిగా రాణించలేమని, గ్రామ వార్డు సభ్యుల నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరికి రైతు చల్లని చూపులు అవసరమని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని విధ్వంసం చేసి మనకు అప్పగించారని, మనం అధికారంలో వచ్చే సమయానికి రైతుల ధాన్యం కొనలేని పరిస్థితి, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించని దుస్థితిలో రాష్ట్రం ఉండేదని, గత పాలకులు వరి వేస్తే ఉరి అనే స్థితి తీసుకొని వచ్చారని అన్నారు. నేడు ప్రజా ప్రభుత్వంలో చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నదని, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. పేదలకు సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణి చేస్తున్నామని తెలిపారు. గత పాలకుల హయాంలో పెండింగ్ పెట్టిన బకాయిలను మెల్ల మెల్లగా చెల్లిస్తున్నామని అన్నారు. ఒక్కొక్క వ్యవస్థను ప్రభుత్వం బాగు చేస్తుందని అన్నారు. 9 రోజులలో రైతులకు 9 వేల కోట్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, 70 లక్షల 11 వేల 984 మంది రైతులకు డబ్బులు బదిలీ చేస్తామని అన్నారు.రైతుల చేతిలో డబ్బులు ఉంటే పెట్టుబడి కోసం అప్పు చేయాల్సిన దుస్థితి రాదని అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, ధాన్యం కొనుగోలు, ఉచిత విద్యుత్తు, రైతు భీమా, పరిహారం, బోనస్ కలిపి మొత్తం 18 నెలల్లో లక్షా 1 వేయి 728 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. గత పాలకులు చేసిన రుణమాఫీ, మనం చేసిన రుణమాఫీపై గ్రామాలలో చర్చ పెట్టాలని అన్నారు. గతంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదని , మనం 8 వేలకు పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 48 గంటల్లో రైతులకు ఖాతాలో పంట డబ్బులు జమ అయ్యేలా చూశామని అన్నారు. దోపిడిదారులకు ధరణి చుట్టం ఐతే, భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారం చేస్తున్నామని అన్నారు.ప్రజల చావుల మీద అధికారం రావాలని ప్రతిపక్షాలు కుటిల ఆలోచనలు చేస్తున్నా యని అన్నారు. గతంలో ఎప్పుడైనా సీఎం ఫాం హౌస్ దాటి వచ్చారా అని అన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం సాధించామని, గతంలో దళితుల నుంచి ఒక మంత్రి ఉంటే తమ ప్రభుత్వ హయాంలో స్పీకర్ తో కలిసి 5 దళిత సామాజిక వర్గ సభ్యులు ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు.

ప్రభుత్వం ఏర్పడిన ఒక సంవత్సరంలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు అందించామని, సివిల్ సర్వీసెస్ చదువుకునే పిల్లలకు 2 లక్షల రూపాయల సహాయం అందించామని అన్నారు. రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లు సబ్సిడీతో అందించేందుకు చర్యలు తీసుకోవాలని, లాభసాటి వ్యవసాయం సాధన దిశగా కృషి చేయాలని అన్నారు. రైతులకు సాంకేతికత బదిలీ చేయాల్సిన అవసరం ఉందని, ఏఐ ద్వారా ఎక్కడ సమస్య ఉందో తెలిస్తే అక్కడే ఎరువులు చల్లితే మనకు ఖర్చు తప్పుతుందని, భూ సారం పెరుగుతుందని అన్నారు.రైతులకు ఉచిత విద్యుత్ కోసం ప్రభుత్వం 17 వేల కోట్ల రూపాయల చెల్లించిందని, మనం సోలార్ కు మారితే ఈ డబ్బులు ఆదా చేసుకోవచ్చని, మహిళలకు నెలకు రెండు నుంచి మూడు వేల రూపాయల వరకు అదనంగా ఆదాయం కూడా లభిస్తుందని అన్నారు. సోలార్ పంప్ సెట్ వల్ల ప్రయోజనం, లాభసాటి పంటల సాగుపై సీనియర్ రైతులతో రైతు వేదిక లలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు జరపాలని అన్నారు. పంట మార్పిడి వ్యవస్థ తప్పనిసరిగా రావాలని, జొన్న రొట్టె తింటే మన ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. లిడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత పాలకులు సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ ఇందిరమ్మ ప్రభుత్వం 21 వేల కోట్ల రుణ మాఫీ, 13 వేల 88 కోట్ల రైతు భరోసా, క్వింటాకు సన్న బియ్యం 500 బోనస్ క్రింద 1119 కోట్లు, రైతు భీమా క్రింద 2181 కోట్ల రూపాయలు, 200 కోట్లకు పైగా పంట నష్ట పరిహారం, 16 వేల 691 కోట్లతో ఉచిత విద్యుత్ సరఫరా, 11 వేల కోట్లతో సాగు నీటి ప్రాజెక్టుల కింద మొత్తం 70 వేల కోట్లు ఖర్చు చేశామని అన్నారు.రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు పూర్తి స్థాయిలో రైతు భరోసా డబ్బులను జమ చేసే కార్యక్రమం రైతుల సమక్షంలో నేడు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. 9 రోజుల వ్యవధిలో రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయని అన్నారు. రైతు కూలీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. లివ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఒకటిన్నర సంవత్సర కాలంలో రైతు సంక్షేమానికి 70 వేల కోట్లు రూపాయలు ఖర్చు చేసిన ఏకైక ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మాత్రమేనని అన్నారు. 10 నెలల కాలంలో 21 వేల కోట్ల రుణమాఫీ మన ప్రభుత్వం చేసిందని అన్నారు.గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన రైతు బంధు బకాయిలు 7 వేల 625 కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేశామని అన్నారు. దేశంలో అత్యధికంగా వరి పంట సాగు చేస్తున్నది తెలంగాణ రైతు అని అన్నారు. దేశం మొత్తం తెలంగాణ రాష్ట్ర పాలన కావాలని నేడు కోరుకుంటుందని అన్నారు. ఉచిత విద్యుత్తు, నీటి పారుదల ప్రాజెక్టు, రుణమాఫీ వంటి అనేక రైతు సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్ అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వినూత్నంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. కృష్ణ, గోదావరి నదులలో రైతులకు







అన్యాయం జరిగిందంటే కారణం గత పాలకులదని మంత్రి విమర్శించారు. లిసీఎస్ కె. రామకృష్ణా రావు మాట్లాడుతూ దేశంలో ప్రగతి శీల రైతులు ఉన్న రాష్ట్రం తెలంగాణ అని, మన రైతులు సంపన్నులు కావాలనే ఉద్దేశంతో తెలంగాణ రైజింగ్ 2047 లో భాగంగా రైతుల ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సాంకేతికతను వినియోగిస్తూ దాదాపు 6 లక్షల మంది రైతులు నేటి కార్యక్రమంలో పాల్గొంటున్నారని అన్నారు. లినేలకొండపల్లి రైతు వేదిక నుంచి రైతు ఎం. రామకృష్ణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఇంటరాక్ట్ అయ్యారు. రైతు నేస్తం కార్యక్రమం లో జరిగిన 57 ఎపిసోడ్స్ మిస్ కాకుండా హాజరయ్యానని అన్నారు. వ్యవసాయ శాఖ అనుబంధ రంగాల శాస్త్రవేత్తల ద్వారా అందించే విజ్ఞానం రైతులకు చాలా ఉపయోగపడుతుందని అన్నారు. వ్యవసాయ విస్తరణ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో బాగుందని తమిళనాడు బృందం కూడా వచ్చి స్టడీ చేసి వెళ్లిందని అన్నారు. ముఖ్యమంత్రి స్పందిస్తూ రాష్ట్రంలో ముఖ్యమైన రెవెన్యూ, ఆర్థిక, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు ఖమ్మం జిల్లాలో ఉన్నారని, రైతులు మంచి లాభసాటి పంటలు పండించాలని తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి రైతు భరోసా నిధులను రైతు ఖాతాలలో బదిలీ చేసే కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.వీడియో సమావేశం అనంతరం రైతు వేదికలో హాజరైన రైతులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాష్ట్రంలో ఖమ్మం జిల్లా రైతులు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. సీఎం సూచనల మేరకు ప్రభుత్వం అందించే రైతు భరోసా పెట్టుబడి డబ్బులతో రైతులు అన్ని రకాల పంటలు సాగు చేయాలని అన్నారు. ఆదర్శ రైతులచే రైతు వేదికలలో వారి అనుభవాలు పంచుకునే విధంగా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, మండల వ్యవసాయ అధికారిణి రాధ, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కట్ల రంగారావుకు పూర్వ విద్యార్థులు ఘన సన్మానం

**వైరాసూర్యామేజర్ న్యూస్:-** అఖిల భారత కాంగ్రెస్ ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంలో వైరాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల రంగారావును టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగినది, విషయం తెలుసుకున్న తనతోపాటు 1984- 85 పదవ తరగతి చదివిన బ్యాచ్ మెంట్స్ ఆదివారం తన నివాసంలో కలుసుకొని శాలువా కప్పి, మిఠాయి తినిపించి, ఘనముగా సన్మానించినారు. తదనంతరం మల్లెల రవీంద్రనాద్ మాట్లాడుతూ మిత్రుడు రంగారావు విద్యార్థి దశ నుండి రాజకీయాలపై మక్కువ చూపేవాడని నాడు ఏఐసీసీలో పదవి రావడం గర్వకారణం అని తను భవిష్యత్తులో మరెన్నో పదవులు అలంకరించాలన్నారు. తదనంతరం ఇటీవల ఆత్మకూరి శేషగిరికి గుండెకు స్టంట్ వేసినారు మిత్రుడునిపరామర్శించి




ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కట్ల రంగారావు, కట్లకోటయ్య సూతకాని కృపానందం,బోనాల సీతారాములు,బుగ్గినేనిసైదులు, సయ్యద్ అతావుల్లా, పర్సా నాగేశ్వరరావు బత్తుల శీను,చిట్టిబాబు, షేక్ మస్తాన్,షేక్ మీరా, పాముల దానయ్య, లాభాను, గజ్జల నరసింహారావు. కేశారామారావు. చింతమాలరవికుమార్, సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-ట్విట్టర్, సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ఫిర్యాదులను కూడా సత్వరమే పరిష్కరించాలి**
**-ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తుల పరిష్కారానికి కృషి చేయాలని, నిబంధనల ప్రకారం మనం ఏదైనా దరఖాస్తు పరిష్కారం చేయలేని సమయంలో కారణాలు తెలియజేస్తూ స్పష్టమైన సమాధానం ఇవ్వాలని అన్నారు. ప్రజావాణి దరఖాస్తులను జిల్లా అధికారులు పక్కాగా ట్రాక్ చేయాలని, మండలాల పరిధి నుంచి వచ్చే సమాధానాలు ఎలా ఉంటున్నాయో క్రాస్ చెక్ చేసుకోవాలని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారం కావాలని అన్నారు. ట్విట్టర్, సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ఫిర్యాదులను కూడా సత్వరమే పరిష్కరించాలని అన్నారు.ప్రజావాణి దరఖాస్తులను ఆన్ లైన్ చేస్తూ ట్రాక్ చేయాలని, ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని, అత్యవసర పరిస్థితుల్లో రాలేని పక్షంలో ముందస్తు అనుమతి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి సోమవారం నాడు ప్రజావాణి తర్వాత వివిధ శాఖల అధికారులు సమన్వయంతో సమస్యలు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో చాలా మంచి స్టాఫ్ ఉందని, భవిష్యత్తులో మంచి పని తీరు కొనసాగించాలని అన్నారు.వేంసూర్ మండలం బీరపల్లి గ్రామ ప్రజలు తమ గ్రామంలో ప్రభుత్వ స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణం జరుగుతుందని, వాటిని వెంటనే నిలిపివేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వేంసూరు మండలం తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకొని రిపోర్ట్ సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నగరం శ్రీరామ్ హిల్స్ ప్రాంతానికి చెందిన వనమా ఉషారాణి ధంసలాపురం గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 194 లో 2 ఎకరాల వ్యవసాయ భూమి 2008 లో రిజిస్ట్రేషన్ చేసుకున్నానని, ఆ భూమిని ఇతరులు ఆక్రమించారని, భూ భారతి చట్టం ప్రకారం ఆ పట్టా పాస్ పుస్తకం రద్దు చేసి తన పేరున పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు నిబంధనల ప్రకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఖమ్మం నగరం బొక్కల గడ్డ 47వ డివిజన్ కు చెందిన చాట్ల సునీత తాను 15 సంవత్సరాలుగా కిరాయి ఇండ్లలో ఉంటున్నానని తనకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.వేంసూర్ మండలం కందుకూరు గ్రామానికి చెందిన ప్రొద్దుటూరు నాగేశ్వర రావు తమ పంట పొలాలకు రామన్న చెరువు అలుగు నీటినీ మళ్ళింపు చేసి నష్టం చేస్తున్నారని, నష్టం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.






# పేదల సొంతింటి ఆకాంక్ష నెరవేర్చేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-పెండింగ్ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ఏడు రోజుల్లో పూర్తి**
**-ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో బఫర్ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల వివరాలు సేకరణ**
**-డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పారదర్శకంగా కేటాయించాలి**
**-ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పేదల సొంతింటి ఆకాంక్ష నెరవేర్చేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై అసెంబ్లీ నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు పూర్తి స్థాయిలో మంజూరు ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి మండలం, గ్రామానికి మొదటి విడతలో కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల సంఖ్య ప్రకారం, లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ కమీటిలను ఫాలో అప్ అవుతూ, బఫర్ సంఖ్యతో కలిపి లబ్దిదారుల జాబితా తెప్పించుకోవాలని అన్నారు. ఇందిరమ్మ కమిటీల నుంచి వచ్చిన జాబితాను మరోసారి ధృవీకరణ చేసి ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. పెండింగ్ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక, ప్రొసిడింగ్స్ పంపిణీ ప్రక్రియ వారం రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మంత్రుల ఆదేశాల మేరకు 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారుల ఎంపికతో పాటు లబ్ధిదారుల వివరాలు సేకరించి బఫర్ జాబితా రూపొందించాలని అన్నారు.ఖమ్మం జిల్లాలో లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా పూర్తి చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల రిపోర్ట్ అందించాలని అన్నారు. ఎంపిక చేసిన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ సిస్టం ర్యాండమైజేషన్ ద్వారా కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. అర్హులైన నిరుపేదలకు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు చేరాలని, గతంలో లబ్ధిదారులను కేటాయించని వాటికి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ కమిటీ నుంచి లిస్ట్ తీసుకుని అధికారులు వెరిఫై చేసి లబ్దిదారుల ఎంపిక చేయాలని అన్నారు. జిల్లాలో పెండింగ్ ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు.ఖమ్మం జిల్లాలో నిర్మాణం పురోగతిలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసేందుకు అవసరమైన నిధుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, వీటిని సొంత భూమి లేని నిరుపేదలకు కేటాయించి ఇందిరమ్మ ఇండ్ల క్రింద నిధులు మంజూరు చేసి పూర్తి చేసేందుకు గల అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు.సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ పైలెట్ గ్రామాలలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఇందిరమ్మ ఇండ్లలో ఇప్పటివరకు 500 పైగా గ్రౌండ్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 చొప్పున ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో దీక్షా రైనా, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఆర్డీఓ లు జి. నరసింహరావు, ఎల్. రాజేందర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపాడు, ముత్తగూడెం, పోనేకల్ రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం

**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్**
రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 1031 రైతువేదికలకు వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం ముఖ్యమంత్రి చే ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఖమ్మం రూరల్ మండలం నందు గోళ్ళపాడు, ముత్తగూడెం, మరియు పొన్నేకల్ రైతువేదికల ద్వారా ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్నిఏర్పాటు చేయడం జరిగినది. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రైతుభరోస 9 రోజులలో చెల్లించాలని నిర్ణయించామని, ఇప్పటివరకు ప్రభుత్వం 70,000 కోట్లు ఖర్చు చేశామని, మొత్తంగా 3,50,000 కోట్లు రైతుల సంక్షేమానికి ఖర్చుచేస్తామని తెలియజేసినారు. తదుపరి ముఖ్యమంత్రి ఖమ్మం, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం,మహబూబాబాద్ జిల్లా రైతులతో సంభాషించడం జరిగింది. వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలని సూచించడం జరిగింది. ఈక్రమంలో రైతులకు సాంకేతిక విజ్ఞానం అందించాలని, సబ్సిడీలు అందచేయాలని పేర్కొనడం జరిగింది. సోలార్ పంప్ సెట్లు రైతులు ఏర్పాటు చేసుకోవాలని, తద్వారా తమ వ్యవసాయాన్ని లాభసాటిగా చేసుకోవాలని, సౌర విద్యుత్ గా మార్చడానికి ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించడం జరిగింది. భూసారం ఆధారంగా పంటలు వేసుకోవాలని, గిట్టుబాటు వచ్చే పంటలు వేసుకోవాలని రైతువేదికల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించడం జరిగింది. చివరగా రైతుభరోస నిధులను ముఖ్యమంత్రి రైతులకు విడుదల చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మణ్ నాయక్ , ఆత్మ డైరెక్టర్స్, మాజీ ప్రజా ప్రతినిధులు, తహసీల్దార్ రాంప్రసాద్ , ఎంపీడీవో కుమార్ , మండల వ్యవసాయాధికారి జె ఉమా నగేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు హిమ బిందు, ఆదర్శ్, వంశీ, కావ్య పాల్గొన్నారు.




# ట్రాఫిక్ నియమాలు, ప్రాముఖ్యత పై పాఠశాల విద్యార్థులకు అవగాహన: ట్రాఫిక్ ఏసీపీ





**ఖమ్మం (సూర్య బ్యూరో):** ట్రాఫిక్ నియమాలను పాటించడం అనేది వ్యక్తిగత భద్రతకు సంబంధించిన విషయం మాత్రమే కాకుండా సమాజానికి దోహదపడే మార్గమని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు అన్నారు. రోజువారీ జీవితంలో ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత పై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రిక్కబజార్ స్కూల్ లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ...ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను విద్యార్థులకు చిన్న వయస్సులోనే నేర్పించడం ద్వారా, విద్యార్థులలో క్రమశిక్షణ మరియు బాధ్యతలను గుర్తు చేస్తాయని అన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం ద్వారా ట్రాఫిక్ సజావుగా సాగుతుందని, అదేవిధంగా రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని, తద్వారా అందరికీ సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించవచ్చని అన్నారు. అందులో భాగంగానే సోమవారం స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించిన అనంతరం నగరంలోని పలు రోడ్లపై ట్రాఫిక్ నియంత్రణకు పాటించాల్సిన నిబంధనలపై అవగాహన కల్పించారు. ఇటీవల కాలంలో యువత నడుస్తున్నప్పుడు లేదా డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సెల్ ఫోన్లు మాట్లాడుతూ.. తరచుగా పరధ్యానంలో ఉంటూ ప్రమాదాలకు గురి అవుతున్నారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. హెల్మెట్లు %ు% సీట్ బెల్టుల వంటి భద్రతా సామగ్రి వినియోగంతో డ్రైవర్లకు రక్షణ కవచాలుగా పనిచేస్తాయని వివరించారు. ముఖ్యంగా వేగ పరిమితులను పాటించడం, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఫోన్‌లను ఉపయోగించకపోవడం వంటి నియమాలతో ప్రమాదాల అవకాశాలను పూర్తిస్థాయిలో తగ్గిస్తాయని అన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ, ఆర్ ఐ సాంబశివరావు, ఎస్సై రవి, రాము తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ప్రారంభమైన రైతునేస్తం




**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతునేస్తం అనే కార్యకమాన్ని అశ్వారావుపేట డివిజన్ లో 9 రైతు వేదికలలో ప్రారంభించారు. ఈ క్రమంలో సోమవారం దమ్మపేట లోని మల్లారం రైతు వేదికలో రైతునేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు అశ్వారావుపేట ఏడిఏ పి. రవి కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతకుముందే 5రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంటే మొత్తం 14రైతు వేదికలలో రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతులు వ్యవసాయంలో అదునాతన పద్దతులను తెలుసుకొని లాభం పొందవచ్చునని తెలిపారు. రైతు భరోసా 2025 పథకాన్ని ప్రారంభిచి అందులో భాగంగా రైతులను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడారు. నియోజకవర్గంలో రైతు వేదికలలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ టీవీ ద్వారా ముఖ్యమంత్రి సందేశం రైతులకు ఇవ్వబడింది. ప్రతి మంగళవారం జరిగే రైతు నేస్తం కార్యక్రమం ఈ వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు ఏర్పాటు చేసిన రైతు వేదికల ద్వారా లైవ్ లో రైతులు చూడవచ్చునన్నారు..అదే విదంగా ఈ వానాకాలం 2025 రైతు భరోసా డబ్బులు ముఖ్యమంత్రి విడుదల చేసారు. రైతు భరోసా పథకం లో నియోజకవర్గం మొత్తం రైతులు 48,231 మంది రైతులు, 91.71 కోట్లు రైతుల ఖాతాల్లో వేసే ప్రక్రియ మొదలయ్యింది.

ఈ కార్యక్రమంలో ఏ డి ఏ, రవి కుమార్ అజోలా ప్రాముఖ్యత, బయోచార్ తయారీ విధానం, కంపోస్ట్ నాడెప్ పద్దతిలో తయారీ, ఇంకుడు గుంటల ప్రాముఖ్యత, నీటి కుంటల ఏర్పాటు అవసరం, మునగ సాగు తో లాభం, వర్షాధార పోడు పట్టా భూముల్లో వెదురు సాగు అవసరం, జీవామృతం ఆవశ్యకత మొదలైన విషయాల గురుంచి రైతులకు ప్రదర్శన ద్వారా తెలియజేశారు. ఈ రైతు నేస్తం కార్యక్రమం లో ఏ ఎం సి చైర్పర్సన్ వాసం లక్ష్మి, రైతులు చిన్నంశెట్టి యుగంధర్, శ్రీరాముల ప్రసాద్, బుద్దె కోటేశ్వర రావు, ఆళ్ళ వెంకటేశ్వర రావు, పగడాల రాంబాబు, చిన్నంశెట్టి చిట్టిబాబు, అశ్వారావుపేట నియోజకవర్గ ప్రత్యేక అధికారి నాగలక్ష్మి, ఏం పి డి ఓ రవీంద్ర రెడ్డి, మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఏం పి ఇ ఓ రామా రావు, రైతు సోదరులు, మహిళా రైతులు తమ సమీపంలోని రైతు వేదికలలో పాల్గొన్నారు.

## క్లినికల్ శిక్షణ కొరకు జూన్ 28లోగా దరఖాస్తు చేసుకోవాలి.......

**– జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవిబాబు**



**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**

ఇంటర్మీడియట్ ఎం.ఎల్.టి. ఒకేషనల్ కోర్సులో మార్చి 2020 నుండి ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులకు ఒక సంవత్సరం క్లినికల్ శిక్షణ ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి, తిరుమలాయపాలెం, మధిర, వైరా ఏరియా ఆసుపత్రులలో అందించనున్నట్లు, శిక్షణకు ఎంపికైన వారు వెయ్యి రూపాయలు డి.డి. రూపంలో చెల్లించాలని, గతంలో దరఖాస్తు చేసుకోని, ఎంపిక కాని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె. రవి బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల విద్యార్థిని, విద్యార్థులు తమ బయోడేటా ఫారంతో పాటు పది రూపాయల పోస్టల్ స్టాంప్ అతికించిన స్వంత చిరునామ కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జత పరిచి, కలెక్టర్ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో జూన్ 28 లోగా అందజేయాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పంచెకట్టు (హఖీఖ ) వేడుకలో చిన్నారులను ఆశీర్వదించిన సయ్యద్ సాదిక్ అలి దంపతులు..



**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :** ట్రాన్స్కో ఏడిఈ మొహమ్మద్ యాసిన్, రెహనాల దంపతుల చిన్నారులు ఆయేషా నుజాహత్, సోహెబ్ పాషా (హఖీఖా) పం చెకట్టు వేడుక భద్రాద్రి కొత్తగుండెం జిల్లా కేంద్రంలో సోమవాసం ఘనంగా జరిగింది.. ఈ సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ జాతి అధ్యక్షులు జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదికలి సాదిక్ అలీ దంపతులు చిన్నారులను ఆశీర్వదించి, చిన్నారులకు మంచి భవిష్యత్తు ప్రసాదించాలని కోరుతూ.. దువా ద్వారా అల్లాహ్ ను వేడుకున్నారు... ఈకార్యక్రమంలో సయ్యద్ షఫి, రాజ్యాంగ పరిరక్షణ వేదిక. వనం వారి కృష్ణాపురం గౌరవ సలహాదారులు. షేక్ మున్నా. జలగం నగర్ గౌరవ అధ్యక్షులు ఇబ్రహీం. కుసుమంచి మండల అధ్యక్షులు ఖలీం హానియా తదితరులు పాల్గొన్నారు..

## రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మండల అధికారులు

**–రైతు వేదికల్లో ముఖ్యమంత్రి సందేశాన్ని వీక్షించిన రైతులు**






**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుల కొరకు ప్రవేశపెట్టిన రైతు నేస్తం ప్రారంభోత్సవ వీడియో కాన్ఫరెన్స్ ను మండల వివిధ శాఖల అధికారులు వీక్షించారు. మండలంలోని పడమటి నర్సాపురం, పాపకొల్లు, కాకర్ల గ్రామాల్లోని రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ లో రైతు వేదిక క్లస్టర్ పరిధిలోని గ్రామాల రైతులు పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని తిలకించారు. ముఖ్యమంత్రి తన సందేశంలో 9 రోజుల్లో రాష్ట్ర రైతులందరి ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేస్తామని ప్రకటన చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ డి కరుణాకర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి జి దీపక్ ఆనంద్, ఎంపీఓ తులసీ రామ్, ఏఈఓ లు గౌస్, డేవిడ్ ప్రసాద్, గోపికృష్ణ, విజయ భాను, మోని టరింగ్ ఇన్చార్జ్ డాక్టర్ బద్దులాల్, నవీన్ రాథోడ్, నున్నా కృష్ణయ్య, లచ్చునాయక్, వాంకుడోత్ కిషన్ నాయక్, కోమ్మినేని రాంబాబు, గూగులోత్ శ్రీనివాసరావు, ప్రసాద్, ధర్మరాజుల సత్యనారాయణ, భుక్యా అమ్రు నాయక్, తాళ్ళురి వీరయ్య, కొండెం వీరభద్రం, నల్లపాటి రామారావు, బాదావత్ సామ్యా నాయక, పలు గ్రామాల రైతు సోదరులు పాల్గొన్నారు.

## డాక్టర్ మధుసూదన్ రావు సేవలమరువలేనివి.

**–ఘనంగా సన్మానించిన స్థానికులు**



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)–** పట్టణానికి చెందిన సీనియర్ ప్రజా వైద్యులు డాక్టర్ మధుసూ దన్ రావు ను సన్మానించడం అంటే నిరుపేదలను అణగారిన వర్గాలను సన్మానించడమే. మణుగూరు ప్రవేట్ దావఖానాలలో ఎక్కువమంది పేషెంట్లు అగపించారంటే అది మధుసూదన్ రావు హాస్పటల్ మాత్రమే. మానవీయ కోణముతో వైద్య సేవయే పరమార్ధంగా భావిస్తూ వైద్యో నారాయణ అనే పదానికి డాక్టర్ మధుసూదన్ రావు నూటికి నూరుపాళ్ళు ఆదర్శం. అందరు డాక్టర్లు వైద్యం పేరుతో సంపాదిస్తే మధుసూదన్ రావు డాక్టర్ మాత్రం అతి తక్కువ ఫీజుతో తక్కువ మందులతో ఫీజు లేకపోయినా ముందు వైద్యం అందించి ఆ తర్వాత బస్సులకు డబ్బులు లేకపోతే ఆయనే ఎదురించి చిరునవ్వులతో పేషెంట్లను పంపిస్తారు. గత నాలుగు దశాబ్దాల నుండి మణుగూరు పరిసర ప్రాంతాలలో వైద్యులు అంటే మధుసూదన్ రావు మధుసూదన్ రావు అంటే వైద్యులని అశేష ప్రజానీకం మనసుల్లో చిరస్థాయిగా పేరు పొందారు. ధనిక వ్యవసాయ కుటుంబం అనంతరం గ్రామం నుండి డాక్టరేట్ పట్టా పొంది నాలుగు దశాబ్దాలుగా మానవీయకోణంతో గొప్ప ప్రజా వైద్యులుగా అన్ని వర్గాల ప్రజల చేత పేరు పొందడం అతియోశక్తిమేము సైతం మిత్రమండలి ఆధ్వర్యంలో డాక్టర్ మధుసూదన్ రావును సన్మానించడం అంటే మానవత్వాన్ని అణగారిన వర్గాలను సన్మానించడమే మార్గదర్శకం.

# పేద ప్రజల పక్షాన పోరాడేది ఎర్రజెండాలు మాత్రమే....

### -సిపిఐ చింతకాని మండల మహాసభలో

### -బాగం హేమంతరావు..

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**

దేశంలో కార్మికులు, కర్షకులు ప్రజలకు హక్కులు సాధించి పెట్టడంలో పేద ప్రజల పక్షాల నిరంతరం పోరాడడంలో కమ్యూనిస్టు పార్టీలు కీలక పాత్ర పోషించాయని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. సోమవారం సిపిఐ చింతకాని మండల 17వ మహాసభ లచ్చగూడెం గ్రామంలో అమరజీవి బాల నాగేందర్ రెడ్డి ప్రాంగణంలో కూచిపుడి రవి, మార్గం శ్రీను,గుండ్ల బేబీ రాణి ల అధ్యక్షతన జరిగింది. తొలుత మహాసభల ప్రారంభ సూచికంగా ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని బాగం హేమంత రావు ఆవిష్కరించారు. అమర వీరుల స్మారక స్తూపానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో బాగం హేమంతరావు మాట్లాడుతూ వందేళ్లుగా సిపిఐ, కమ్యూనిస్టు పార్టీలు దేశానికి ఏమి చేశాయని కొంత మంది అవివేకులు మాట్లాడుతున్నారని ఆయన తెలిపారు. భారతదేశ. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని స్వాతంత్ర్యం తర్వాత కూడా ప్రజల, కార్మికుల, కర్షకుల హక్కుల కోసం అనునిత్యం సిపిఐ పోరాటం చేస్తుందన్నారు. సిపిఐ తో పాటు ఇతర కమ్యూ నిస్టు పార్టీలు కలిసి పోరాటం చేయడం వల్లనే దేశంలో జమీందారులు, జాగీర్దారులు, పటేల్ పట్వారీ వ్యవస్థలు రద్దయ్యాయన్నారు. ఎంతో మంది భూములు లేని పేదలకు భూములు కల్పించిందన్నారు. ఏఐటియుసి ఆధ్వర్యంలో చేసిన పోరాటాల ఫలితంగా 44 కార్మిక హక్కుల చట్టాలను కల్పించుకున్నారు. సిపిఐ ఆధ్వర్యంలో చేసిన పోరాటాలు అజరామరమన్నారు. ప్రస్తుత యువతకు కూడా కమ్యూనిస్టు పార్టీ అవశ్యకత గురించి తెలపాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో రాచరిక వ్యవస్థను నిర్మూలించడానికి వైజాం నిరంకుశ పాలనను పారద్రోలడానికి సిపిఐ అలుపెరుగని పోరాటం చేసిందన్నారు. కమ్యూ నిస్టు పార్టీ చేసిన పోరాటాలు నేటి యువత తెలుసుకోవాలన్నారు. పాలకులు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధా నాలపై పోరాటాలు సాగించాలన్నారు. సిపిఐ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పేద ప్రజలకు ఇండ్లు కట్టించాలని మొట్టమొదటి సారి అసెంబ్లీలో ప్రస్తావించింది కమ్యూనిస్టులేనని ఆయన తెలిపారు. 1973లో ప్రతిపక్ష నేతగా ఉన్న సిపిఐ శాసన సభ్యులు మహ్మద్ రజబ్ధలీ పేదలకు ఇండ్లు కట్టుకోవడానికి ఐదువేలు మంజూరు చేయా లని



అడగగా అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ఒప్పుకున్నారన్నారు. అప్పుడు కమ్యూనిస్టులు అడిగిన ఐదువేల రూపాయల నుంచి ఇప్పుడు ఐదు లక్షల వరకు ఇల్లు కట్టు కోవడానికి ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తుందంటే అది కమ్యూనిస్టుల చలువేన న్నారు. 2006లో రైతులకు రుణమాఫీ చేయా లని బ్యాంకుల ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో 48 గంటల పాటు ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తే అవహేళన చేశారని రైతులకు రుణమాఫీ ఎలా చేస్తారని ఎద్దేవా చేశారన్నారు. ఇప్పుడు రుణమాఫీ చేయడానికి ప్రభుత్వాలు ముందుకు వచ్చాయని ఆయన తెలిపారు. ప్రభుత్వ రంగ ఆస్తులు కార్పొరేట్ లకు ధారాదత్తం చేస్తున్నారన్నారు. బీజేపీ హయాంలో మతోన్మాదం హెచ్చుమీరుతుందన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించడంలో మోడీ పూర్తిగా విఫలమయ్యారన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను అమలు చేయాలని లేని పక్షంలో కేసిఆర్ కు పట్టిన గతి పడుతుందన్నారు.ఆరుగ్యారెంటీలు రైతు రుణమాఫీ,రైతు భరోసా తక్షణమే అమలు చేయాలన్నారు.పంటల భీమా పథకాన్ని అమలు చేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయాలన్నారు. ప్రజా సమస్యలపై సిపిఐ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు.స్థానిక సంస్థలు ఎన్నికల్లో పార్టీ సత్తా చాటాలన్నారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి కొండపర్తి గోవిందరావు ,జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు సింగు నరసింహారావు, మేకల నరసింహారావు, సీతామాలక్ష్మి ,వ్యకాస జిల్లా కార్యదర్శి ఏసు , పార్టీ మండల కార్యదర్శి పావులూరు మల్లికార్జున రావు, జిల్లా సమితి సభ్యులు దూసరి శ్రీరాములు, రాసాల మోహన్ రావు బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, చింతకాని మండల సహాయ కార్యదర్శి అబ్బూరి మహేష్ , దూసరి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే 'భట్టి' ధ్యేయం

### -బోనకల్ ఎస్సీ కాలనీలో ఘనంగా భట్టి జన్మదిన వేడుకలు

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే భట్టి ధ్యేయమని టీపీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు లు అన్నారు. ఆదివారం బోనకల్ లోని ఎస్సీ కాలనీలో ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క జన్మదినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో పీపుల్స్ మార్చ్ పేరుతో రాష్ట్ర మొత్తం పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకొని ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజా సమస్యలపై దృష్టి సారించి ప్రజల సమస్యలు నెరవేర్చడమే కాకుండా సంక్షేమ పథకాలు నెరవేర్చుతూ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న మల్లు భట్టి విక్రమార్క ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని



ఆకాంక్షించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు తోటపల్లి స్వామి లను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు పాసంగులపాటి కోటేశ్వరరావు, బిపి నాయక్, చేబ్రోలు వెంకటేశ్వర్లు, మరీదు శ్రీనివాసరావు, అంతోటి వెంకటేశ్వర్లు, భూక్య భద్రు నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటపల్లి స్వామి, ఆ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బానోత్ జ్వాల, యార్లగడ్డ కృష్ణయ్య,ఆళ్ల నాగరాజు, యార్లగడ్డ శ్రీనివాసరావు, ప్రేమ్ కుమార్, చందు, గోపి మహిళా నాయకురాలు చేబ్రోలు రమ, రాయల ప్రభావతి, మంద ముఖ్య నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థినీ విద్యార్థులకు పెన్సిల్స్ బహూకరణ

**కల్లూరు సూర్య జూన్ 16:**

పట్టణం లోని అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన బీరవల్లి ఆగస్టిన్ జన్మదిన సందర్భంగా స్ఫూర్తి ఫౌండేషన్ కల్లూరు వారికీ పేద విద్యార్థినీ విద్యార్థులకు 200 పెన్సిల్స్ ను బీరవల్లి అగస్టిన్ స్వరూప దంపతులు స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు కి బుదవారం అందజేశారు అనంతరం స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు అంతే కాకుండా ఎవరైనా




దాతలు సహృదయం తో ముందుకు వచ్చి నిరుపేద విద్యార్థినీ విద్యార్థుల కు సహాయం చేసే గుణం కల దాతలు ముందుకు రావాలని పరకా వారిని కోరారు ఈ కార్యక్రమంలో ఉబ్బన నాగరాజు, ఉబ్బన బాబురావు పాల్గొన్నారు.

# రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ సేవలు ప్రారంభం

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూన్ 16) మండలంలోని రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ సేవలను సోమవారం ప్రారంభమైనాయి. 1031 రైతు వేదికలలో వీడియో కాన్ఫరేన్స్ సేవలను ముఖ్యమంత్రి రేవంతర్‌రెడ్డి వర్చువల్ పద్దతిలో ప్రారంభించారు. కారేపల్లి మండలంలో అప్పాయిగూడెం, మాణిక్యారం రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ సేవలను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.సంపత్‌కుమార్, ఎంపీడీనో జీ.సురేందర్, ఏవో బీ.అశోక్‌కుమార్ పాల్గని మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ సలహా, సూచనలు, శిక్షణలు అందించడానికి ఏర్పాటు చేసిన రైతు వేదికలలో నూతన సాంకేతిక పరిజ్ఞానంతో నిరంతరం శాస్త్రవేతల సలహాలు అందించటానికి వీడియో కాన్ఫరెన్స్ సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. రైతులు నూతన సాగు పద్ధతులు, సేంద్రియ వ్యవసాయం పద్ధతులను అవలంభించి అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో సొసైటీ డ్కెరక్టర్ బానోత్ హిరాలాల్, ఏఈవోలు బి.నరేష్, ప్రమీళ, మున్ని, మహేష్, చంద్రకళ, కార్యదర్శి కృష్ణవేణి, రైతు ప్రతినిధులు పగడాల మంజుల, గుగులోత్ భీముడు, బానోత్ రాందాస్, రాంచందర్, సపావట్ నాగులు, వాంకుడోత్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు బడి వద్దు ప్రభుత్వ బడి ముద్దు

**కల్లూరు సూర్య జూన్ 16 :**



మండల పరిధి పాత యర్ర బోయినపల్లి ప్రాథమిక పాఠశాలలో ఆ గ్రామానికి చెందిన ఉపాధ్యా యురాలు మునగా దివ్య తన కుమా రుడు మోక్షిత్ ను సోమవారం ప్రభ ుత్వ పాఠశాలలో రెండో తరగతి లో చేర్పించారు మునగ దివ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం రాజాపురం గ్రామంలో ఎస్జీటీగా పనిచేస్తున్నారు ఆమె భర్త బుద్ధారపు నాగేశ్వరరావు బ్యాంకులో ఉద్యోగి అయినప్పటికీ దివ్య స్వగ్రామం అయిన యర్రబోయినపల్లిలో అమ్మమ్మ తాతయ్య దగ్గర నుంచి ప్రాథమిక పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలను కాపాడే దిశగా పయనిస్తున్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేదగిరి అశోక్ బుద్ధరపు మోక్షిత్ కు రెండో తరగతిలో అడ్మిషన్ ఇచ్చారు ఈ సందర్భంగా గ్రామస్తులు దివ్య ను అభినందించారు.

# విద్యార్థినీ విద్యార్థులకు నోటు పుస్తకాలు వితరణ

**కల్లూరు సూర్య జూన్ 16 :**



మండల పరిది చెన్నూరు ప్రాథమిక పాఠశాలలో 45 మంది విద్యార్థినీ విద్యార్థులకు బుదవారం నోట్ పుస్తకాలను చెన్నూరు గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ అధికారి మాదల వంశీ కృష్ణ వితరణ చేశారు చేశారు రాబోయే రోజుల్లో పాఠశాల అభివృద్ధికి సహకరిస్తానని ఆయన తెలిపారు వితరణ చేసిన మాదల వంశీకృష్ణ కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దంతాల సుధాకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు మునుముందు కూడా ఇలాగే సహాయాన్ని అందించవలసిందిగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో చెన్నూరు పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పొట్రు మధు చెన్నూరు ప్రాథమిక పాఠశాల ఏ ఏ పీ సీ చైర్మన్ గంతోటి సునీత పాఠశాల ఉపాధ్యాయులు జి సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకున్న పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ అండ్

**-చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ (అధినేత) పోట్రు ప్రవీణ్**

**-అంగనవాడి పిల్లలకి బ్యాగులు పుస్తకాలు వితరణ**

**కల్లూరు సూర్య జూన్ 16 :**
మండల పరిధిలోని యర్రబోయినపల్లి గ్రామపంచాయతీ నందు గల నాలుగు అంగనవాడి కేంద్రాలలో చిన్నారులకు ఉచితంగా బ్యాగులు, పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, బలపాలు, పలకలు మొదలగు విద్యకు అవసరమయ్యే సామాగ్రిని అదే గ్రామానికి చెందిన పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ,(అధినేత) పోట్రు ప్రవీణ్ తన దాతృత్వాన్ని చాటుకున్నారు సోమవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు,పోట్రు ప్రవీణ్ కుటుంబ సభ్యులు పాల్గొని పిల్లలకు బ్యాగులు పుస్తకాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రవీణ్ మీడియాతో మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలోని పిల్లలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని స్థానికులు, అంగన్వాడీ కార్యకర్తలు కోరగా వారి కోరిక మేరకు ట్రస్ట్ చైర్మన్ పోట్రు ప్రవీణ్ దాతృత్వంతో పిల్లలకి విద్యాసామాగ్రిలను అందించడం జరిగిందని అన్నారు.





అమ్మఒడి తరవాత పిల్లలు మానసిక వికాసం, విద్యాభ్యాసంతో ప్రపంచాన్ని పరిచయం చేసుకోగలిగేది అంగన్వాడి కేంద్రాలేనని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పోట్రు కిరణ్ అంగన్వాడి కార్యకర్తలు గ్రామ ప్రజలు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పరకాలశ్రీనుకి నివాళులర్పించిన దండోరా నేత:-డాక్టర్ కోరిపల్లి శ్రీనివాస్

**వైరాసూర్యమేజర్ న్యూస్ః**



ఇటీవల వడదెబ్బతో మరణించిన మరకాల శ్రీను ఇంటికి వెళ్లి సోమవారం పరామర్శించిన తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కోరిపల్లి శ్రీనివాస్ మాదిగ శీను చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరకాల శ్రీను ఎంఆర్పిఎస్ ఉద్యమానికి చేసిన సేవలను కొనియాడారు అనంతరం ఆయన కుటుంబానికి ఆర్థిక సాయం చేసి అన్నివేళలా అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఉపకులలా జేఏసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గౌరవరపు డేవిడ్ రాజు దండోరా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దేవరకొండ కిరణ్ దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిశాల వెంకన్న దండోరా ప్రచార కార్యదర్శి కనకపుడి వీరస్వామి కుక్క ముడి సంపత్ నగంటి శ్రీనివాస్ కోటమ్మ,లతా, తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# సింగరేణి గ్రామంలో ఘనంగా పెద్దమ్మతల్లి వార్షికోత్సవం..

**-అన్నదానం ప్రారంభించిన తహసీల్దార్ సంపత్‌కుమార్**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి జూన్ 16)కారేపల్లిలోని పురాతన దేవాలయమైన పెద్దమ్మతల్లి ఆలయం పునర్మిణం అనంతర 8వ వార్షికోత్సవంను ఘనంగా నిర్వహిస్తున్నారు. వార్షికోత్సవంలో రెండోవ రోజ్కైన సోమవారం ఆలయంలో కుంకుమ పూజలు, హొమగుండం కార్యక్రమాలను ఆలయ పుజారి మల్లిఖార్జునశర్మ ఆధ్వర్యంలో నిర్వహించగా దానిలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు%-%రమాదేవి దంపతులు పాల్గని పూజలు చేశారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని తహసీల్ధార్ ఎస్.సంపత్‌కుమార్



ప్రారంభించారు. ఈసందర్భంగా తహసీల్ధార్ మాట్లాడుతూ గ్రామస్తులు ఐక్యంగా ద్కైవకార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమన్నారు. ఆలయానికి నగదు వితరణకాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్(టోనీ) పెద్దమ్మతల్లి ఆలయానికి రూ.5వేలు నగదు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తురక రాంబాబు తురక నారాయణ, పేర్ని వెంకటేశ్వర్లు, తురక సాంబ తురక కోటి, సంపత్, ముక్క సీతారాములు, పాలిక లింగయ్య పాల్గొన్నారు.

# అపూర్వ కలయిక

**కామేపల్లిసూర్య మేజర్ న్యూస్**



మండల పరిధిలోని ముచ్చర్లబిజాస్తి పపల్లి హెస్కూల్ లో 1991బి 92 సంవత్సరం లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు లక్ష్మీ గార్డెన్స్ నందు కలుసుకున్నారు. తమ చిన్ననాటి జ్ఞాపకాలను ఒకరితో ఒకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి తమ గురువులైనటువంటి జానకిరామయ్య తెలుగు మాస్టార్, సాదు లక్ష్మణరావు లను ఘనంగా సన్మానించారు. దీనితోపాటు బ్యాచ్ లో భగవద్గీతలోని 720 శ్లోకాలను కంఠస్థం చేసిన తమ సహచర విద్యార్థి అయినటువంటి మద్దినేని ఉషారాణి ని పూర్వ విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైనటువంటి రామారావు ,నారాయణ, రామయ్య ,పరమాత్మ చారి, కోటయ్య ,ప్రసన్నకుమార్, దామోదర్, నరసింహారావు, యాకుబ్ పాషా,యలమద్ది రమేష్,గుండ్ల రమేష్,వనిత, వరలక్ష్మి, ఉషారాణి ,అన్నపూర్ణ, రోజా, రమణి, తదితరులు పాల్గొన్నారు.

# ఇరు వర్గాల మధ్య ఘర్షణ

**-ఆవేదన వ్యక్తం చేస్తున్న దళిత మహిళలు ..**

**-పింజరమడుగులో దళిత మహిళలపై అధికార పార్టీ నాయకుల దాడి**

**-తీవ్రంగా గాయపడ్డ దళిత మహిళలు ,-బిఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేసిన పోలీసులు**

**కామేపల్లి, సూర్య మేజర్ న్యూస్**
దళిత మహిళలపై దాడి చేసే గాయపరిచిన సంఘటన మండల పరిధిలోని పింజరమడుగు గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. బాధితులు కథనం మేరకు. వివరాలు ఇలా ఉన్నాయి. పింజమడుగు గ్రామానికి చెందిన చిప్పలపల్లి ఆనంద్ ను గ్రామానికి చెందిన కొందరు అధికార పార్టీ నాయకులు దాడి చేసి గాయపరిచారు. విషయం తెలుసుకున్న ఆనంద్ కుమార్తెలు తన తండ్రిని పరామర్శించేందుకు గ్రామానికి వచ్చారు. అనంతరం గ్రామంలో తన తండ్రిని ఎందుకు కొట్టారని ఆనంద్ కుమార్తెలు ప్రశ్నించినందుకు గాను పింజరమడుగు గ్రామానికి చెందిన,అధికార పార్టీ నాయకులు , తొ పాటు కొంతమందితో కలిసి దళిత మహిళలపై విచక్షణ రహితంగా కులం పేరుతో దూషిస్తూ కర్రలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. దెబ్బలకు తట్టుకోలేక మహిళలు పరిగెత్తుకుంటూ వెళ్లారు. అయినా పరిగెత్తుకుంటూ వెళ్తున్న మహిళలను వెంటపడి మరి కర్రలతో దాడి



చేశారని బాధిత మహిళలు విలేకరులకు తెలిపారు. కొట్టిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు.

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి. తాహశీల్దార్ మన్నే. ఉషా శారద పాల్గొన్నారు. రైతులను.. రాజు చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అధికారులను నాయకులను.. కాన్ఫరెన్స్ సందేశం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిసి ముఖాముఖి మాట్లాడేది విన్నారు. కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు తల్లపరెడ్డి.నాగిరెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ కంచర్ల వెంకట నరసయ్య, నాయకులు అనుమోలు. వెంకటకృష్ణారావు, షేక్ ఇస్మాయిల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి. బాబురావు, పాండురంగారావు, దేవరకొండ రాజీవ్ గాంధీ, ఏవో బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పంచాయతీ పై బీజేపీ జెండా ఎగరాలి



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

ప్రతీ పంచాయతీ పై బీజేపీ జెండా ఎగరేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపునిచ్చారు. మండలం లోని కొంగర,రాయగూడెం గ్రామాలలో సోమవారం పర్యటించారు.పీఎం విశ్వకర్మ పధక ద్వారా మంజూరైన యూనిట్లు ను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.వివిధ పార్టీలకు చెందిన పలు కుటుంబాలు పార్టీలో చేరారు.వీరికి కండువా కప్పి సాదరంగా అహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ అన్ని స్థానాలలో పోటీ చేస్తుందని అన్నారు. సర్పంచ్లు,ఎంపీటీసీలు, జడ్పీటీసీ స్థానాలలో పోటీ చేసి విజయం సాధించేందుకు ఇప్పటి నుంచే కార్యచరణ ను చేపట్టాలని సూచించారు. ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని సూచించారు. మండలం లో పార్టీ తిరుగులేని శక్తి గా నిలిపేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పధకాలను ప్రతీ ఇంటికి వెళ్లి ప్రచారం చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారికి అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, ఉపాధ్యక్షుడు కొండ హర్ష, శేషగిరి,కళంగి వెంకటేశ్వర్లు, సూరేపల్లి వెంకటేశ్వర్లు, రామారావు,నరేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం కార్యక్రమాన్ని వీక్షించిన ఏం ఎల్ ఏ రాందాస్ నాయక్



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్

)రైతు భరోసా నగదును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సోమవారం విడుదల చేసారు.ఈ సందర్భంగా రైతు నేస్తం పేరునా హైద్రాబాద్ లో నిర్వహించిన కార్యక్రమాన్ని లైవ్ కవరేజ్ నీ లింగగూడెం గ్రామంలో వున్న రైతు వేదిక భవనంలో ఎల్ ఇ డీ టివి ద్వారా ప్రదర్శించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రొగ్రం ని వైరా ఏం ఎల్ ఏ మాలత్ రాందాస్ నాయక్ ,స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు,రైతుల తో కలిసి వీక్షించారు.అనంతరం ఏం ఎల్ ఏ రాందాస్ నాయక్ మాట్లాడుతూ వర్షాకాల పంటలకు గాను పెట్టుబడి సహాయం( రైతు భరోసా) నిధులు రైతు ఖాతాలో 10రోజుల్లోపు ఖాతాలో జమఅవుతాయన్నారు.రైతు నేస్తం కార్యక్రమంలో వైరా ఏ డి ఎ కరుణ శ్రీ, ఏ ఓ బాలజి,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,మండలాద్యక్షులు వడ్డే నారాయణరావు,మాజీ సర్పంచ్,జిల్లా నాయకులు సూరంపల్లి రామారావు,ఆత్మ కమిటి మాజీ ఛైర్మన్ కోసూరి శ్రీను,యాట్రప్రగడ చిరంజీవి, సొసైటి ఛైర్మన్ చేరుకుమల్లి రవి,చింతానిప్పు నరసింహారావు,పొట్లపల్లి శ్రీను,రైతులు పాల్గొన్నారు.

## ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ 2025-26 విద్యా సంవత్సరం పరీక్షల క్యాలెండర్ లను ఆవిష్కరించిన

### రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



ఖమ్మం సూర్య కల్చరల్ న్యూస్ :

ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ 2025-26 విద్యా సంవత్సరంలో గాను ఒలింపియాడ్ పరీక్షల క్యాలెండర్ లను తెలంగాణ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది . పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా ఒలంపియాడ్ సౌత్ ఇండియా డైరెక్టర్ అంతోటి రామకృష్ణాని మరియు వారి బృందాన్ని అభినందించారు . ఈ సందర్భంగా సౌత్ ఇండియా డైరెక్టర్ అంతోటి రామకృష్ణ మాట్లాడుతూ ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ గత 2016 సంవత్సరం నుండి దేశవ్యాప్తంగా మరి ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో ఈ పోటీ పరీక్షలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . అదే విధంగా సహకరిస్తున్నటువంటి స్కూల్ యాజమాన్యాలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ దివ్య , డిస్టిక్ ఇంచార్జ్ శ్వేత తో పాటు పలువురు పాల్గొన్నారు .

# రైతు నేస్తం ద్వారా రైతులతో సీఎం ముఖాముఖి

### -వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్న మండల రైతులు, అధికారులు





వైరా టౌన్(సూర్య న్యూస్):-

గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం రైతు నేస్తం కార్యక్రమం ప్రారంభించిన విషయం తెలిసిందే. అప్పటినుండి ప్రతి మంగళవారం ఈ కార్యక్రమం ద్వారా సీఎం రైతులతో ముఖాముఖి నిర్వహిస్తున్నారు. రైతు నేస్తం ద్వారా రాష్ట్రంలో ఉన్న రైతులందరూ తమ సందేహాలు నివృత్తి చేసుకోవాలని మంచి ఆలోచనతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో రాష్ట్రవ్యాప్తంగా 1031 రైతు వేదికల్లో రైతు నేస్తం కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అనుసంధానం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.అందులో భాగంగా మండల పరిధిలోని ఖానాపురం ,కొండకొడిమ రైతు వేదికల్లో ప్రారంభించబడిన ఈ కార్యక్రమంలో సోమవారం రైతులు అధికారులు రైతు నేస్తం కార్యక్రమాన్ని వీక్షించారు. మంత్రివర్గం పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రైతులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కొరకు అధిక నిధులు కేటాయిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ శ్రీనివాస్,ఎంపీడీఓ సరస్వతి వ్యవసాయ అధికారి మాయన్ మంజూఖాన్,వ్యవసాయ విస్తరణ అధికారులు సపవత్ సైదులు, పరిటాల వెంకట నర్సయ్య, మెద రాజేష్, ఆలూరి వాసంతి, వెంపటి కీర్తి,పంచాయితీ సెక్రెటరీ వెంకట రమణ, రవీందర్ రైతులు షైక్ లాల్ మహ్మద్,షైక్ మౌలాలి, వీరపనేని కిషోర్ నర్వనేని అశోక్,కొల్లి శ్రీనివాసరావు రైతులు పాల్గొన్నారు.

# త్రీ టౌన్ ప్రాంతం నుండి 60 కుటుంబాల బీజేపీలో చేరిక


### - ఖమ్మంలో పెరుగుతున్న బీజేపీ పార్టీ బలం.
### - జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు





ఖమ్మం (సూర్య బ్యూరో):

త్రీటౌన్ మండల అధ్యక్షురాలు దార్ల మల్లేశ్వరి శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో 11 ఏళ్ల ప్రస్థానం సంకల్ప సభ కార్యక్రమం వెంకట సాయి ఫంక్షన్ హాల్లో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు పాల్గొని ఇతర పార్టీల నుండి త్రీ టౌన్ ప్రాంతానికి చెందిన 60 కుటుంబాలను బీజేపీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు . వేముల వెంకటేష్ , వేముల ఇంద్రయ్య , వేముల కొండల్ , చల్లా విజయ్ , జ్యోతి , భూలక్ష్మి , శ్వేత , ఉప్పమ్మ నాయకత్వం లో కాషాయ కండువాలు ధరించారు . భాజపా పార్టీ నమ్మకంతో దేశానికి సేవ చేయాలనే భావంతో వారు బీజేపీ లోకి చేరడం విశేషం అన్నారు . ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ అభివృద్ధి వేగంగా సాగుతోంది . ఆ విశ్వాసంతో ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారు . ఖమ్మం నగరంలోని ప్రజలు కూడా ఇప్పుడు బీజేపీ వైపు ఆకర్షితులవుతున్నారు . బీజేపీ అనేది దేశం కోసం , ధర్మం కోసం పని చేసే పార్టీ అని అందుకే అన్ని పార్టీలకు చెందిన కుటుంబాలు ఇప్పుడిప్పుడే బీజేపీ లోకి వస్తున్నారు అని త్వరలో ఖమ్మం జిల్లా మొత్తంలో వేల సంఖ్యలో చేరికలు జరుగుతాయి అని తెలియజేశారు . మేము అభివృద్ధి మార్గంలో ప్రజలతో పాటు నడుస్తాం . అన్ని వర్గాల ప్రజలకు సమాన స్థానం కల్పించే పార్టీ బీజేపీ అని జిల్లా అధ్యక్షులు పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో గుత్తా వెంకటేశ్వర్లు , పిట్టల వెంకట నరసయ్య ముదిరాజ్ , రేఖా సత్యనారాయణ యాదవ్ , పమ్మీ అనిత , నల్లగట్టు ప్రవీణ్ కుమార్ , నెల్లూరి బెనర్జీ , వీరవల్లి రాజేష్ , రుద్ర ప్రదీప్ , ఈదుల భద్రం , యార్లగడ్డ రాఘవ , రజిని రెడ్డి , శ్రీరామనేని మణి , కొనతం లక్ష్మీనారాయణ , గోనెల శివ , దోన్వాన్ దాసు , బీజేపీ నాయకులు , కార్యకర్తలు , మహిళా శక్తి , యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .



# తెలంగాణ తొలి , మలి దశ ఉద్యమకారుల వేదిక ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం



ఖమ్మం (సూర్య బ్యూరో):

ఖమ్మం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ అనుదీప్ దరిశెట్టి కు తెలంగాణ తొలి , మలి దశ ఉద్యమకారుల వేదిక ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందించారు . సకల జనులు నిస్వార్థంగా , త్యాగనిరతితో ఆరు దశాబ్దాల పాటు చేసిన పోరాటాల ఫలితంగా , బలిదానాల వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని మీకు తెలుసు , దాదాపు ఆరు దశాబ్దాలపాటు సాగిన తొలి , మలి దశ ఉద్యమాలలో అనేక మంది ప్రాణాలు కోల్పోయినారు . 1300 మంది బలి దానాలకు పాల్పడ్డారు . ఇంత ఘనమైన చరిత్రను గత 10 ఏండ్ల కాలంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వము ఉద్దేశ పూర్వకంగానే ఉద్యమకారులను విస్మరించింది . ఫలితంగా ఉద్యమకారులు ఆర్థికంగా , మానసికంగా , ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారు . వారంతా తీవ్ర మనోవేదనకు లోనయ్యారు . తెలంగాణ ఉద్యవ ుకారులకు ఎంతో మానసిక స్థైర్యాన్ని , ఆనందాన్ని ఇచ్చింది . అలాగే తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి , తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి , తెలంగాణ ఉద్యమ అమర వీరుల కుటుంబాలకు పెన్షన్ ఇవ్వాలి , తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలి , సంక్షేమ పథకాలలో ఉద్యమకారులకు వాటా కల్పించాలని విన్నవించుకున్నారు . ఈ కార్యక్రమంలో ఉద్య మకారులు గోపగాని శంకర్ రావు , కె.వి కృష్ణారావు , పసుపులేటి నాసరయ్య , అర్వపల్లి విద్యాసాగర్ , సర్దార్ హుస్సేన్ , గుంటేటి వీరభద్రం , పగడాల నరేందర్ , రాచమళ్ళ ఉమా యాదవ్ , రెడ్డి బోయిన వరలక్ష్మి , సయ్యద్ అజీమ్ , అర్వపల్లి సుధాకర్ , జడల వెంకటేశ్వరరావు , ఫక్రుద్దీన్ , బట్టు రాజేంద్ర నాయక్ , షేక్ నాగుల్ మీరా , సయ్యద్ బురన్ , ఆసిఫ్ , దరిపల్లి వీరబాబు , పెళ్లూరి విజయ్ కుమార్ , అల్లిక సంతోష్ కుమార్ , అశోక్ సింగ్ , కామని అనంతలక్ష్మి , ధనలక్ష్మి , తిప్పర్తి నాగమణి , స్వరూప రెడ్డి , పద్మ , కమల , యాగలక్ష్మి , ఉల్లంగి పద్మ , ఇనుప శ్రీనివాస్ , గాలి రాము గౌడ్ , సైదులు , మునయ్య , అంకాల ఉపేందర్ , వెంకటేశ్వర్లు , బానోత్ ప్రసాద్ , కోరకొప్పు డేవిడ్ తదితరులు పాల్గొన్నారు .

## వాసవి క్లబ్ సేవలు అభినందనీయం : ఐసిప ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు



మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్) - మణుగూరు వాసవీక్లబ్, వనితా వైభవం సంయుక్తంగా అందిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఇంటర్నేషనల్ కార్పొరేట్ అడ్మినిస్ట్రేటివ్ ప్రెసిడెంట్ బండారు వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం డాన్ టూ డస్క్ కార్యక్రమంలో భాగంగా మణుగూరులో ఆయా క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టగా, అతిథులు రేపాక రాజమనోహర్, రీజియన్ చైర్పర్సన్ మిరియాల శ్రీలతలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మణుగూరు అంబేద్కర్ చౌరస్తాలో ప్రయాణికుల సౌకర్యార్థం రెండు సిమెంట్ బల్లలు, తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల పరిసరాల్లో వేసిన సిమెంట్ బల్లలను ప్రారంభించారు. అదేవిధంగా ఉచిత డయాబెటిస్ పరీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం రైతుకు సన్మానం, చర్మకారుడికి కిట్ వితరణ కార్యక్రమాలు చేపట్టి మాట్లాడారు. మణుగూరు ప్రజలకు సేవలందిస్తూ వాసవీక్లబ్, వనితా వైభవం చేపడుతున్న కార్యక్రమాల పట్ల అభినందించారు. బస్టాండ్ ఏర్పాటుతో పాటు మిని మేడారంలో జాతర సమయంలో భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదానం, మజ్జిగ పంపిణీ, ఉత్తమ ఫలితాలు సాధించిన 10వ తరగతి విద్యార్థులకు సన్మానం వంటి కార్యక్రమాల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. మణుగూరు ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి క్లబ్ సేవలను మరింత ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు శ్యామ్, బొగ్గవరపు అంజలి, జోన్ చైర్పర్సన్ దోసపాటి స్వర్ణ, ఐపీసీ బండారు నర్సింహారావు, జిల్లా ఇన్చార్జి కడవెండి విశ్వనాథగుప్తా, జిల్లా జాయింట్ సెక్రటరీ చిట్టూరు శేషుబాబు, పుర ప్రముఖులు, వర్తక సంఘం అధ్యక్షుడు దోసపాటి నాగేశ్వరరావు, మాజీ డిప్యూటీ గవర్నర్ వనమా లక్ష్మీనారాయణ, దింటకుర్తి బ్రహ్మయ్య, సముద్రాల కృష్ణమూర్తి, చిత్తలూరి రమేశ్ బాబు, దోసపాటి ధర్మారావు, కొల్లూరి మోహన్ రావు, సుగ్గల సూర్యం, చిట్టూరు నాగరత్నమణి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్) మండలం పరిధిలో కూనవరం గ్రామపంచాయతీ లో ఇందిరమ్మ ఇళ్ళ భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాలెం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం క్రింద ఒక ఇంటికి రూ 5 లక్షలు ఇస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఈ పథకం దేశానికి ఆదర్శప్రాయమని తెలిపారు, పినపక నియోజకవర్గం కి 3500 ఇళ్ల మంజూరు అవ్వగా అదనంగా మరో 1000 ఇల్లు మంజూరు చేయమని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరగా తక్షణమే1000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశారని తెలియపరిచారు కావున అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని ఎవరు అధైర్య పడవద్దు అని విడతలవారీగా అందజేస్తామని తెలియపరిచారు, మంజూరు అయినటువంటి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని, నాలుగు దఫాలుగా నిధులు అందజేస్తామని, లబ్ధిదారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ నరేష్ , ఎంపీడీఓ శ్రీనివాస్ రావు, ప్రభుత్వ అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కాగార్ నిలిపివేయాలి



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- ఆపరేషన్ కాగార్ నిలిపివేయాలని చేపట్టిన, ఈనెల 17న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని , న్యూ డెమొక్రసీ ఆధ్వర్యంలో టేకులపల్లి లో పోస్టర్ ఆవిష్కరణ చేసినట్లు నాయకులు సోమవారము తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణఆపరేషన్ కగారును నిలిపివేయాలని, మోడీ ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి ,మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .అనంతరంఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాదు,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, 2026 జూన్ నాటికల్లా మావోయిస్టు పార్టీని అంతం చేస్తామని, ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేస్తూ, మారణ హెూమాన్ని సృష్టిస్తున్న, అమిత్ షా ప్రభుత్వ మొండి వైఖరి నశించాలని వారన్నారు. శాంతి చర్చ జరుపుతామని కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాసిన ,పట్టించుకోకుండా ఏజెన్సీ ప్రాంతంలో ఖనిజ సంపద వనరుల కోసం, ఆదివాసీలపై దాడులు కొనసాగిస్తూ, వారిని బూటకపు ఎన్ కౌంటర్లు చేస్తూ హత్యలు చేస్తున్నారని, తక్షణమే మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని, ఆపరేషన్ కంగారును నిలిపివేయాలని, మోడీ ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ శంకర్ ,చందా, మంచ, రమేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీయుసిఐ రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయండి

### టీయుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు గోనెల రమేష్




పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- ఈ నెల 21, 22 న నిజామాబాద్లో జరిగే టీయుసిఐ రాష్ట్ర ప్రథమ మహాసభ లను జయప్రదం చేయాలని సోమవారం పాల్వంచలో కేజీబివి హాస్టల్లో వాల్ పోస్టర్లు విడుదల చేసారు. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల రమేష్ మాట్లాడుతూ ఈనెల 21, 22 తేదీలలో నిజామాబాద్ లో టియుసిఐ రాష్ట్ర మహాసభలు జరగనున్నాయని, 21 వ తారీకు భారీ కార్మిక ప్రదర్శన, బహిరంగ సభ, 22వ తారీకు ప్రతినిధుల సభ జరుగుతుందని, దీనికి టి యు సి ఐ ఆల్ ఇండియా అధ్యక్షులు అమిస్ పటేల్ హాజరవుతారని ఈ బహిరంగ సభకు అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కార్మికులను కోరారు. అసంఘటిత రంగ కార్మికులు చాలీ,చాలని వేతనాలతో పనిచేస్తూ వారి కుటుంబ పోషణ భారమై ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అన్ని రంగాల అసంఘటితరంగ కార్మిక వర్గానికి అనేక హామీలను ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలను విస్మరిస్తుందని విమర్శించారు. కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులంతా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేజీబివి సిబ్బంది అచ్చమ్మ, సుశీల, కమలమ్మ, లక్ష్మి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ టీ సీ, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### 4వ మహాసభల గోడ ప్రతుల ఆవిష్కరణ




ఇల్లందు సూర్య (మేజర్న్యూస్)- ఈ నెల 21,22 తేదీలలో సిఐటియు ఆధ్వర్యంలో ఖమ్మంలో నిర్వహించనున్నఆర్టీసీ ఎస్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర మహాసభ ల గోడ ప్రతులను సోమవారం ఆవిష్కరించారు. అనంతరం డిపో అధ్యక్షులు ఐ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి, జిల్లా నాయకులు తాళ్లూరి కృష్ణ పాల్గొని మాట్లాడుతూ ఆర్టీసి కార్మికులు సంక్షేమం కోసం, సంస్థ మనుగడ కోసం సీటు పనిచేస్తున్నారని మహాసభ జయప్రదం కోసం సంఘం బాధ్యులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జులై 9 తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో అంజయ్య, నూర్ భాష, వెంకటయ్య, అశోక్, కృష్ణ, మహేశ్వరి, నాగలక్ష్మి, ఏ ఎస్ రావు, సురేష్, సయ్యద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## నాగారం కాలనీ రైతు సదస్సులో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)- భూభారతి ప్రక్రియలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన రైతు సదస్సులలో పాల్వంచ మండలం పరిధిలోని నాగారం కాలనీ లో సోమవారం రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్,పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సదస్సులో రైతులు దరఖాస్తు చేసుకునే విధానాన్ని, అధికారులు చేస్తున్న చర్యలను కొత్వాల పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న భూభారతి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దారా ప్రసాద్,రెవెన్యూ అధికారి రవికుమార్ రెడ్డి, నాగారం కాలనీ పంచాయతీ కార్యదర్శి జ్యోతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకి రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, నాగారం కాలనీ మాజీ ఉపసర్పంచ్ బానోతు ప్రసాద్, సుంకర కోటేశ్వరరావు, శంకర్, వీరు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## రక్షణతో కూడిన నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయాలి

### కే ఓసి లో క్వాలిటీ బొగ్గు ఉత్పత్తి సమీక్ష సమావేశంలో జిఎం



టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్) - రక్షణతో కూడిన నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయాలనీ జిఎం వి కృష్ణయ్య అన్నారు. సోమవారం కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో క్వాలిటీ బొగ్గు ఉత్పత్తి గురించి అధికారులతో సమీక్షసమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏరియా జిఎం మాట్లాడుతూ బొగ్గు అధిక ఉత్పత్తి, రక్షణతో పాటు నాణ్యత కూడా చాలా ముఖ్యమని అన్నారు. నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయడంలో ప్రతి ఒక్కరిపై బాధ్యత ఉంటుందన్నారు బొగ్గు నాణ్యతలో సూపర్వైజర్ లే కీలకపాత్ర పోషిస్తారని, రాబోయే రోజుల్లో క్వాలిటీ బొగ్గు రావాలని క్వాలిటీ బొగ్గు లేకపోతే ఇల్లందుకు మనుగడ లేదని, కాబట్టి అందరూ సమిష్టి కృషితో నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేయాలని అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కె ఓ సి, పి.ఓ. గోవిందరావు, క్వాలిటీ మేనేజర్ రాందాస్, ఇంచార్జి మేనేజర్ కె. ఓ. సి. యూ.బ్రహ్మం, అన్ని షిఫ్టుల అండర్ మేనేజర్లు, సూపర్వైజర్లు, సంబంధిత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కేటీఆర్కు సంఘీభావం తెలిపిన లకావత్ గిరిబాబు



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)- వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ కు సంఘీభావం తెలిపారు. ఫార్ములా ఈ కార్ రేస్ కేసు పై కేటీఆర్ ఏసిబి విచారణ ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆయనకు మద్దతుగా గిరిబాబు హైదరాబాద్ వెళ్లి సంఘీభావం తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ భవన్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తో కలిసి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ను లకావత్ గిరిబాబు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు భూక్యా సంజీవ్ నాయక్,జూలూరుపాడు సొసైటీ డైరెక్టర్ చాపలమడుగు రామ్మూర్తి, తాలూరి రామారావు,పురస్తపురపు రామకృష్ణ,పోతురాజు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అధికారులకు పి ఆర్ పి ఇవ్వాలి



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** అధికారుల వేతనంలో భాగమైన పిఆర్పి కోల్ ఇండియాలో అమలుపరిచిన విధంగానే సింగరేణిలో కూడా అమరచాలని అధికారుల సంఘం కోరింది. 2022...23 కి గాను 23.06.2024 లో ఇవ్వడం జరిగిందని, కానీ సింగరేణిలో ఇప్పటివరకు ఇవ్వలేకపోయారనీ అన్నారు. దీనివలన అధికారులు ఆన్ రెస్ట్ లో ఉన్నారనీ, అదే విధంగా ఇప్పుడు కూడా కోల్ ఇండియాలో 2023- 24 కి ఈ జూన్ నెల పిఆర్పి ఇవ్వడం జరుగుతున్నదనీ, కానీ మన తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి అత్యధిక ప్రాఫిట్ నాలుగు వేల కోట్లు రావడానికి కారణమైన సింగరేణి అధికారులకి మాత్రం పిఆర్పి ఇవ్వలేదనీ అన్నారు. అయితే డిఆర్పి అనేది వేతానాలో భాగమైనదనీ, దీన్ని ఇవ్వడం వలన సింగరేణి కి, ప్రభుత్వానికి కి ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు ఉండవని అన్నారు. అదేవిధంగా 2007- 2014 దాకా ఇవ్వవలసిన పిఆర్పి బకాయి కూడా ఇవ్వడం లేదని, దానిలో భాగంగా అప్పుడు ఉన్న అధికారులు కోర్టుకు వెళ్ళడం జరిగిందనీ, అయితే కోర్టు తీర్పు ఇచ్చింది కానీ ఇప్పుడున్న సింగరేణిలో అమలు జరపలేకపోతున్నారని వారు అన్నారు. దయచేసి ఇప్పటికైనా పి ఆర్ పి అమలు చేయాలని వారు కోరారు. ఈ విషయమై సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కు చాలాసార్లు విజ్ఞప్తి చేసిన ఇవ్వడం లేదని వారు వాపోయారు.

# ఐఎన్ టియూసి తోనే కార్మికుల హక్కులు సాధ్యం



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** కార్మికుల హక్కుల పరిరక్షణకై ఐఎన్టియుసి తోనే సాధ్యమని సెంట్రల్ కమిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజు, జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్ లు అన్నారు. సోమవారం కోయగూడెం ఓపెన్ కాస్ట్ కార్మికులతో ఏర్పాటుచేసిన గెట్ మీటింగ్లో మాట్లాడారు. గుర్తింపు సంఘం కార్మికుల హక్కులను సాధించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని, ఐఎన్టియుసి యూనియన్ ఆధ్వర్యంలో ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఐఎన్టియుసి యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. వెజ్ బోర్డు కమిటీ చైర్మన్ జనక్ ప్రసాద్ నిరంతరం కార్మికుల శ్రేయస్సు కోసం పనిచేస్తూ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ని కలిసి సింగరేణిలో నెలకొన్న సమస్యలను చర్చించి పరిష్కారం దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ మహబూబ్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ తోట వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ ఇల్లందు ఏరియా కమిటీ సభ్యులు రాకం అశోక్ కుమార్, ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ జే వెంకటేశ్వర్లు, డిప్యూటీ జనరల్ సెక్రటరీ భూక్యా నాగేశ్వరావు, బ్రాంచ్ సెక్రటరీ కల్లోజి రాంబాబు, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ గూగుల్ బాసు, శారద శ్రీనివాస్, రాజ్ కుమార్, భావ్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ కార్యాలయంలో రైతులకు అందుబాటులో వరి విత్తనాలు

## 25 కేజీల సంచి ధర రూ.1075లు : చైర్మన్ బిక్షం



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)-** మండల సొసైటీ కార్యాలయానికి వరి బీపీటీ 5204 అనే రకానికి చెందిన వంగడ విత్తన సంచులు అందుబాటులో ఉన్నాయని సొసైటీ చైర్మన్ చీమలపాటి బిక్షం తెలిపారు.కార్యాలయంలో 4 వందల విత్తన సంచులు మాత్రమే వచ్చాయని,మండల రైతులు సకాలంలో కార్యాలయానికి వచ్చి 25 కేజీల సంచి ని రూ 1075 లు చెల్లించి కొనుగోలు చెయ్యాలని పేర్కొన్నారు. విత్తనములు కావలసిన రైతులు తమ ఆధార్ కార్డు,పట్టాదారు పాసుపుస్తక జిరాక్స్ కాపీ,ఫోన్ నెంబరు ను సొసైటీ కార్యాలయంలో ఇచ్చి వరి విత్తనములు కొనుగోలు చెయ్యాలని సొసైటీ అధ్యక్షులు చీమలపాటి భిక్షం మండల రైతు సోదరులను కోరారు.

# నూతన డిప్యూటీ జీఎంను సన్మానించిన ఐఎన్టియుసి బృందం



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)-** కొత్తగూడెం ఏరియా డిప్యూటీ జీఎం (పర్సనల్)గా గామలపాటి వెంకట మోహన్ రావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్లో ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్టియుసి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసిహోతియనకు పూల బొకేఇచ్చి శాలువతో సన్మానించారు. అనంతరం రజాక్ మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియాలో సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా చూడాలని, ఉద్యోగులు రావలసిన ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లు, రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు త్వరగా సెటిల్మెంట్ చేయాలని కోరారు. అలాగే క్వార్టర్స్ సీనియార్టీని బట్టి ఉద్యోగులకు ఇచ్చే విధంగా చూడాలని, సింగరేణి సంస్థలో జరిగే పలు కార్యక్రమాలను విజయవంతం అయ్యేలా చూడాలని, ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. కొత్తగూడెం ఏరియా జి.ఎం ఆఫీస్కు బదిలీపై వచ్చిన మతిన్ హుస్సేన్ సీనియర్ పర్సనల్ ఆఫీసర్, హరీష్,పర్సనల్ ఆఫీసర్ లను స్వాగతించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ బుటిక రాజేశ్వరావు, ఫిట్ కార్యదర్శులు చిలుక రాజయ్య,గోపు కుమార స్వామి,ఈ మోహన్ రెడ్డి,ఎం.డి.సత్తార్ పాష, సిహెచ్.సాగర్, సంఘరావు, మల్లికార్జున్, సెంట్రల్ బ్రాంచ్ కార్యదర్శులు,సకినాల సమ్మయ్య, సీతారామరాజు,పోషం శ్రీనివాస్,ఎం.కొమురయ్య,శనిగరపు కుమార్, వెంకటస్వామి, నాయకులు భాను కమల్, శ్రీనివాస్ రెడ్డి, లెనిన్ బాబు, రాజేశ్వరరావు, రవీందర్, కే నాగేశ్వరరావు, కే కుమార్, సత్యనారాయణ ఆలం, ఉమర్, ప్రసాద్, కిషోర్, గుత్తుల రవి, నాగరాజు, చంద్రావతి,నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపార విస్తరణ ప్రాజెక్టుల్లో మరింత వేగం పెరగాలి

**సోలార్, పవన, జియో థర్మల్ విద్యుత్తు, బొగ్గు నుంచి కెమికల్స్ పై ప్రత్యేక సమీక్ష**

**పనులు మందకొడిగా సాగితే ఉపేక్షించేది లేదు**

**అన్ని విభాగాల అధిపతులకు సీఎండీ ఎన్.బలరామ్ హెచ్చరిక**

**28 రకాల విస్తరణ ప్రతిపాదనలపై సుదీర్ఘంగా సమీక్షించిన చైర్మన్**



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)-** సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా చేపట్టిన ప్రాజెక్టులను, పనులను మరింత వేగవంతంగా నిర్వహించాలని, మందకొడిగా పనులు కొనసాగితే ఉపేక్షించేది లేదని సీఎండీ ఎన్.బలరామ్ వివిధ విభాగాల అధికారులను హెచ్చరించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి సోమవారం నిర్వహించిన వీడియో సమావేశంలో సింగరేణి సంస్థ వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా చేపట్టిన సోలార్ విద్యుత్, పవన విద్యుత్, బ్యాటరీ స్టోరేజ్, జియో థర్మల్ విద్యుత్, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్, కీలక ఖనిజాల ఉత్పత్తి, జాయింట్ వెంచర్ల ఏర్పాటు, కార్బన్ డయాక్సైడ్ నుండి మిథనాల్ తయారీ, సర్ఫేస్ కోల్ గ్యాసిఫికేషన్, భూగర్భ గనుల్లో కోల్ గ్యాసిఫికేషన్ తదితర 28 రకాల ప్రాజెక్టులు, పనులపై ఆయన సంబంధిత అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. కొన్ని ప్రాజెక్టులపై ఇప్పటికే ప్రాథమిక అవగాహనకు రావడం, కొన్ని పనుల పట్ల ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగిందని, మరికొన్ని పనులపై ఏజెన్సీల ద్వారా అధ్యయనం జరుగుతుందని, సింగరేణి సంస్థకు ఈ వ్యాపార విస్తరణ చర్యలు ఎంతో అవసరం కనుక ఈ పనులను మరింత వేగవంతంగా నిర్వహించాలని ఆయన కోరారు. వివిధ విభాగాల వారు తమకు కేటాయించిన పనులపై వివరించగా ఆయన పనులలో జరుగుతున్న జాప్యంపై అసహనం వ్యక్తం చేశారు. మరో 10 రోజులకల్లా ప్రతీ పనిలో ప్రగతి కనిపించాలన్నారు. ఇకపై ప్రతీ వారం బొగ్గు ఉత్పత్తిపైనే కాకుండా ప్రత్యేకంగా వ్యాపార విస్తరణ ప్రాజెక్టులపై సమీక్ష ఉంటుందని స్పష్టంచేశారు. సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు కూడా సింగరేణి వ్యాపార విస్తరణ చర్యల పట్ల సానుకూల ధోరణితో ఉన్నాయని, ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ వ్యాపార విస్తరణ చర్యలు త్వరగా అమలులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో ఇంకా కేంద్ర ప్రభుత్వ ఆదేశం మేరకు కార్యాలయాలు, క్వార్టర్ల పైన చేపట్టాల్సిన రూఫ్ టాప్ సోలార్ పవర్ గురించి, కోల్ వాషరీల ఏర్పాటు, హైడ్రాలిక్ కన్వేయర్ల ఏర్పాటు వంటి విషయాలపై లోతుగా చర్చించారు. సమావేశంలో డైరెక్టర్ ఈ అండ్ ఎం డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె.వెంకటేశ్వర్లు, డైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం సుభాని, ఇంకా జీఎం సి.పి.పి ఎ.మనోహర్, జీఎం మార్కెటింగ్ ఎన్. వి.రాజశేఖర్ రావు, సింగరేణి థర్మల్ పవర్, సోలార్ పవర్, రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్, సింగరేణి సివిల్, బిజినెస్ డెవలప్ మెంట్, తదితర 20 శాఖల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.



# సింగరేణి ప్రధాన కార్యాలయంలో యోగా శిక్షణా తరగతులు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** ఈ నెల 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ప్రభుత్వము, కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు కోల్ ఇండియా అనుబంధ బొగ్గు సంస్థలలో ఈనెల 14నుండి 20 నిర్వహించే యోగా బూట్ క్యాంపుల నిర్వహణ లో భాగముగా సోమవారం సింగరేణి ప్రధాన కార్యాలయము లోని హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ లో మరియు కార్పొరేట్ లోని అన్ని డిపార్ట్మెంట్లలో యోగా శిక్షకులచే ఉద్యోగులకు యోగా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. అదే విధముగా ఈనెల 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున ఉదయం సింగరేణి ప్రధాన కార్యాలయము నందు కార్పొరేట్ పరిధిలోని ఉద్యోగులచే మెగా యోగా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ యోగా బూట్ కార్యక్రమములో కార్పొరేట్ పరిధిలోని అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు, ఉద్యోగులు యోగా మాస్టర్లు పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు రాజకీయ కక్ష్యే

**మాజీ మంత్రి వనమా**

**కేటీ ఆర్ కి మద్దతుగా వనమా రాఘవ ఆధ్వర్యంలో ప్రదర్శనగా తెలంగాణ భవన్ కు చేరుకున్న బీఆర్ ఎస్ శ్రేణులు**

**కేటీఆర్ ని కలిసి తన మద్దతు తెలిపిన కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే వనమా**

**ప్రశ్నించిన కేటీఆర్‌పై 14 కేసులా?**

**రేవంత్ ది ప్రతీకార పాలన,**

**ఫార్ములా-ఈ రేస్‌తో పెరిగిన రాష్ట్ర ప్రతిష్ట**

**వనమా రాఘవేందర్**



**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)** - ప్రజల పక్షాన కాంగ్రెస్‌ను నిలదీస్తేనే ఇలా నోటీసులు ఇస్తారా? అని మాజీ మంత్రి, కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో కేటీఆర్ ని కలిసి తన మద్దతు తెలిపారు. అనంతరం వనమా మాట్లాడుతూ కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్ కు తెరాలేపిందన్నారు. పరిపాలనలో విఫలమైన కాంగ్రెస్ పార్టీ కావాలనే ప్రతిపక్ష నేతలను తప్పుడు కేసుల్లో ఇరికించి విచారణ పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఫార్ములా – ఈ రేసు కేసులో మళ్లీ కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ సర్కార్ 18నెలలుగా రాష్ట్రానికి చేసిందేమి లేదన్నారు. ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారెంటీలు ఇంకా అమలు కాలేవని వాటిని ప్రశ్నిస్తున్నందుకే కేటీఆర్ మీద ఇలా రాజకీయ కక్ష్యలో భాగంగా నోటీసులు ఇస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ సర్కార్ కు ప్రజల్లో ఉన్న వ్యతిరేకత నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు ఇలాంటి చర్యలకు పూనుకుంటున్నారని తెలిపారు. పదే పదే కేటీఆర్ ను లక్ష్యంగా చేసుకొని నోటీసులు ఇవ్వడం పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో చేసిన చర్య అని దుయ్యబట్టారు. ఇది రాజకీయంగా వేధించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంచుకున్న మార్గమన్నారు. ఫార్ములా – ఈ రేసు వంటి గ్లోబెల్ ఈవెంట్ హైదరాబాద్‌లో నిర్వహించి నగరాన్ని ప్రపంచ పటంలో పెట్టిన ఘనత కేటీఆర్‌కు దక్కుతుందన్నారు. ఈవెంట్ వల్ల హైదరాబాద్ పేరు ప్రఖ్యాతులు రావడంతో పాటు టూరిజం పెరిగిందని ప్రభుత్వానికి ఆదాయం వచ్చిందని తెలిపారు. అలాగే దాదాపు రూ 700 కోట్ల పెట్టుబడులు వచ్చాయని వివరించారు. ఇప్పటికే ఏసీబీ విచారణకు పిలువగా అధికార యంత్రాంగం అడిగిన అన్ని వివరాలు కేటీ ఆర్ ఇప్పటికే అందించారన్నారు. మళ్లీ అదే విషయంపై పదే పదే నోటీసులు ఇచ్చి వేధింపులకు గురిచేయ్యాలని చూస్తే యావత్ తెలంగాణ సమాజం ఊరుకోదన్నారు. నోటీసులు ఇచ్చి విచారణ పేరుతో కేటీఆర్‌పై ప్రజల్లో అపోహలు సృష్టించాలనే కుట్రకు కాంగ్రెస్ తెర లేపిందన్నారు. ప్రజా సమస్యలపై దృష్టి మరల్చేందుకు రాజకీయంగా ప్రత్యర్థులపై కుట్రలు చేస్తూ నిరుద్యోగం, ఇచ్చిన హామీల అమలులో విఫలం వంటి అంశాలనుంచి దృష్టి మళ్లించడమే దీని వెనుక అసలైన ఉద్దేశమన్నారు. ఈ నెల 20-21 తేదిల్లో ఇంగ్లాండ్‌లోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో జరుగనున్న ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరం నిర్వహించే సదస్సులో ముఖ్యవక్తగా కేటీఆర్‌ను ఆహ్వానించడంతో రేవంత్ రెడ్డికి కండ్లు మండుతున్నాయని దుయ్యబట్టారు. అందుకే ఇలా నోటీసులు పేరుతో రాక్షసానందం పొందుతున్నారని విమర్శించారు. ఫార్ములా -ఈ రేసు మీద దుష్ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ వారు హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రపంచ అందాల పోటీలకు రాష్ట్ర ఖజానా నుంచి రూ. 300 కోట్లు ఖర్చుపెట్టింది నిజం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఈవెంట్ వల్ల రాష్ట్రానికి ఏం ప్రయోజనమని ప్రశ్నించారు.





# అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం ఏరియాలో యోగ శిక్షణ



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) :** ఈనెల 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ప్రభుత్వము, కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు కోల్ ఇండియా అనుబంధ బొగ్గు సంస్థల లో ఈనెల 14 నుండి 20 నిర్వహించే యోగా బూట్ క్యాంపుల నిర్వహణ లో భాగముగా సోమవారం కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయంలో నిర్వహించిన యోగా శిక్షణ కు ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా ఎస్ ఓ టు జిఎం జి.వి కోటి రెడ్డి హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా వలన మనసు శరీరం ప్రశాంతంగా ఉంటుందని ప్రతి ఒక్కరు యోగాను చేస్తూ వారి ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ వీ మల్లికార్జునరావు ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, డిజిఎం(పర్సనల్) గామలపాటి వెంకట మోహన్ రావు, డివై పిఎం గోవర్ధన హరీష్, సీనియర్ పిఓలు మజ్జి.మురళి, మొహమ్మద్ మాథీన్ హుస్సైన్, ఐటీ మేనేజర్ కె శేషాశ్రీ, అధికారులు టి. సత్యనారాయణ, బి తౌర్య, బి మాధవ్ ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

**లక్ష్మీదేవి పల్లి మండల ప్రెస్ క్లబ్ ఎన్నిక ఏకగ్రీవం**

**అధ్యక్షులుగా.. రాజ్ శేఖర్, ప్రధాన కార్యదర్శిగా.. యాకుబ్ పాషా నియామకం**







**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)** - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీ క్రిష్ణ ఇన్ హెూటల్ లో జర్నలిస్టులు సమావేశమై ఈ కమిటీని ఎన్నిక చేశారు. ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా శంకర్ (వార్త), అధ్యక్షుడిగా రాజ్ శేఖర్ (మన తెలంగాణ), ఉపాధ్యక్షుడిగా శేఖర్ (సాక్షి), పురుషోత్తం (జనంసాక్షి), ప్రధాన కార్యదర్శిగా యాకుబ్ పాషా (ఆంధ్రప్రభ), సహాయ కార్యధర్సులుగా మురళి (మనం), నాగరాజు (సూర్య), కోశాధికారిగా వెంకట్ (నవతెలంగాణ), క్రమశిక్షణ కమిటీ సభ్యులుగా వాహబ్ (నవభూమి), రాజేందర్ (వెలుగు), షఫీ (సూర్య), ప్రసాద్ (మెట్రో ఈవెనింగ్), సతీష్ (దిశ), అశోక్ (ప్రజాజ్యోతి) లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాజ్ శేఖర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో ముందుంటానని హామీ ఇచ్చారు

# నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డైరెక్టర్ పా.ని సన్మానించిన బీఎంఎస్ నాయకులు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)**- సింగరేణిలో నూతనంగా నియమితులైన డైరెక్టర్ (పర్సనల్ , అడ్మినిస్ట్రేషన్) గౌతమ్ పోట్రుని సోమవారం బీఎంఎస్ నాయకులు ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏబీకే ఎంఎస్ కార్యదర్శి, జేబీసిసిఐ సభ్యులు పి. మాధవ నాయక్, ఎస్ సీ ఎం కే ఎస్ బీ ఎం ఎస్ కు చెందిన నాయకులు, కార్యకర్తలు డైరెక్టర్ ని వారి చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం నాయకులను డైరెక్టర్ కి పరిచయం చేశారు. సింగరేణి కార్మికుల సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతూ, సంస్థ అభివృద్ధికి మరింత తోడ్పడాలని మాధవ నాయక్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టి.ఎస్. పవన్ కుమార్, బి. రాంసింగ్, జీవి కృష్ణారెడ్డి, ఉట్ల గణేష్, బాలకృష్ణ, బి. సుందర్ రావు, లచ్చిరాం, ఎ. ఠాకూర్, ఎం. మోహన్ రావు, డి. శ్యామ్, ఐ. నాగేశ్వరరావు, డి. నిర్మల, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.